305183

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	విజంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
గురువారం
9-11-1978
THE ANDHRA PATRIKA
Regd. No. H HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 65
సంచిక: 204
పుటలు: 6
వెల: 30 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వర్ణాంగ్య చిత్రాలతో, లాటా సినీ వార్తలతో వెలువడుచున్నది.
తప్పక చదవండి!

ప్రతిపక్ష నాయకురాలిగా శ్రీమతి గాంధీ ఎన్నిక?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 8: పూర్వప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా ఎన్నిక కావచ్చునని తెలుస్తుంది. పార్లమెంటరీ పార్టీ సమావేశం గురువారం సాయంత్రం ఇక్కడ జరుగుతుంది. అప్పుడు శ్రీమతి గాంధి ఈ పదవికి ఎన్నిక కావచ్చునని అనుకుంటున్నారు.

పార్లమెంటరీ పార్టీ నాయకత్వం తమకు వద్దని శ్రీమతి గాంధి అంటున్నప్పటికీ ఆమె శ్రీ పి. ఎం. స్టీఫెన్ స్థానంలో పార్లమెంటరీ పార్టీ నాయకత్వ పదవిని చేపట్టగలరని ఆమె పార్టీ అగ్రనాయకులే బహిరంగంగా చెపుతున్నారు.

ప్రతిపక్ష నాయకురాలయితే శ్రీమతి గాంధికి కేబినెట్ హోదా, ఇతర సదుపాయాలు లభిస్తాయి. అంతేగాక లోక్‌సభలో స్వరన్‌సింగ్ కాంగ్రెస్ సభ్యులను ఆమె తమవైపు తిప్పుకోడానికి వుంటుంది.

ఇది ఇలా వుండగా శ్రీమతి గాంధి పార్లమెంటు ప్రవేశం జనతాపార్టీకి అనుకోని పరంగా పరిణమించవచ్చు. శ్రీమతి గాంధి దండయాత్రలను ఎదుర్కొనడానికి జనతా పార్టీ వారంతా సమైక్యంగా వుండితీరవలసిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది.

శ్రీమతి గాంధి ఎన్నిక వల్ల ఆమె ఒకవేళ ప్రతిపక్ష నాయకత్వాన్ని స్వీకరిస్తే మొదటి బాధితుడు కాగల శ్రీ పి. ఎం. స్టీఫెన్ తాము చిక్కమగళూరు తీర్పు దృష్ట్యా జనతా ప్రభుత్వం రాజీనామా కోరడం లేదని స్పష్టం చేశారు. జనతాపార్టీ అధికారంలో కొనసాగిన కొద్దీ వారి గోతిని వారే త్రవ్వుకుంటారని, అలా జరగాలనేదే తమ అభిమతమని ఆయన చెప్పారు. అయితే ఫాసిజం, ప్రజాస్వామ్యం వంటి సమస్యలపై వోటర తీర్పు అడిగిన జనతా పార్టీకి ఈ తీర్పు దృష్ట్యా ఏవిధమైన వైఖరిని అవలంబించాలి అనే విషయంలో నిర్ణయం తీసుకునే నిజాయితీ వుంటుందని మాత్రం ఆశిస్తున్నామని చెప్పారు. శ్రీమతి గాంధి భారత్ ప్రజలచే గుర్తింపబడిన నాయకురాలిగా పార్లమెంటులో ప్రవేశిస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రతిపక్ష నాయకత్వం చేపట్టే ఉద్దేశంలేనట్లు వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 8: అన్ని ఉపఎన్నికలలో విజయాలలాంటిదే చిక్కమగళూరు ఉప ఎన్నికలో తమ విజయమని శ్రీమతి గాంధి అన్నారు. మీవిజయం గురించి మీరెలా భావిస్తున్నారని ప్రశ్నించగా, ఎన్నికలలో జయాపజయాలను తాము అంతగా పట్టించుకోమన్నారు.

జనతాపాలన వైఫల్యాన్ని ప్రత్యేకంగా ఈ ఉపఎన్నిక ప్రతిబింబిస్తోందని చెప్పారు. వారి వైఫల్యాలను నిత్యం ఎత్తి చూపడం జరుగుతూనే ఉందన్నారు.

మీరు లోక్‌సభకు ఎన్నికైన దృష్ట్యా లోక్ సభను రద్దుచేసి, ప్రభుత్వపక్షాన్ని ప్రతిపక్ష నాయకురాలు అవుతారా? అని ప్రశ్నించగా "లేదు" అన్నారు. ఇప్పటికీ తాము పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నామని చెప్పారు. మీ పార్టీ వారే కోరితే ప్రతిపక్ష నాయకత్వం స్వీకరిస్తారా? అన్న ప్రశ్నకు వారిని అడగ నివ్వండి, అప్పుడు చూద్దాం అన్నారామె.

చిక్కమగళూరులో హింసను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా ప్రయత్నించారని, తమ పార్టీ కార్యకర్తలను కొట్టారని శ్రీమతి గాంధి చెప్పారు. చిక్కమగళూరు ప్రజలకు తమ సందేశాన్ని ముందురాసి, పత్రికలకు తరువాత విడుదల చేస్తామన్నారు.

శ్రీమతి గాంధి నివాసం 12, విలింగ్డన్ క్రెసెంటు వద్ద డప్పులు వాయిస్తూ చేరిన తమ మద్దతు దార్లను అభినందించడానికి ఆమె కొద్దిసేపు బయటికి వచ్చి నిలబడ్డారు. అప్పుడక్కడ చేరినవారంతా విజయనినాదాలు చేశారు.

ఇక ముందు మీరు ఏమిచేయ దలుస్తున్నారు' ఇదివరలో అనుకున్నట్లు బ్రిటన్ సందర్శించ బోతున్నారా? అని ప్రశ్నించగా తమ కార్యక్రమాలలో ఏమార్పూ ఉండదని ఆమె అన్నారు.

ఈ ఉపఎన్నిక ఫలితం చూపాకైనా ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి రాష్ట్రపతికి ప్రజల నుంచి కొత్తగా అధికారం పొందమని కోరమని సలహా ఇవ్వాలని ఇం. కాం. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలే అన్నారు. జనతా దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పే ఇది అని యు. పి. ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కిద్వాయ్ అన్నారు.



జనతా పార్టీకి పూర్తి మెజారిటీ

బొంబాయి, నవంబరు 8: జనతా పార్టీ, ఆ పార్టీ మిత్రపక్షాలు నగర కార్పొరేషన్ ఎన్నికలలో పూర్తి మెజారిటీ సంపాదించాయి. ఒక రాజకీయ కూటమి ఈ మధ్యకాలంలో ఇంతటి విజయాన్ని సాధించినది లేదు.

జనతా పార్టీకి మొత్తం 140 స్థానాల్లో 2-30 వరకూ తెలిసిన ఫలితాలలో 71 స్థానాలు లభించాయి.

నేటి రాత్రి 2—30 కు ఆధికారికంగా వెల్లడించిన 116 స్థానాలలో జనతా పార్టీ 71 స్థానాలు గెలుచుకున్నది.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు—6, కాంగ్రెస్ (ఐ)—13, శివసేన—17, ముస్లిమ్‌లీగ్—2 సి ప ఐ 3, సి పి ఎం 1, ఇండిపెండెంట్లు 3 స్థానాలు సంపాదించుకున్నారు.

బొంబాయిలో వేశ్యలువుండే రెడ్‌లైట్ ప్రాంతంలో వోటింగ్ మహా మరుకుగా సాగి అక్కడ 60 శాతం వోట్లు పడ్డాయి. నృత్యశాలలోని అతి సనాతనమైన వృత్తిని అవలంబిస్తున్న స్త్రీలు అసంఖ్యాకంగా పోలింగ్ బూత్‌లవద్ద నిలబడి వుండటం కనిపించింది.

ఒక 95 ఏళ్ల అంధురాలు ఆప్రాంతంలో వచ్చి వోటు చేసింది.

కర్నాటక మంత్రివర్గం విస్తరణ

బెంగుళూరు, నవంబరు 8: కర్నాటక మంత్రివర్గం త్వరలో విస్తరింపబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజు అర్స్ పత్రికా గోష్ఠిలో సూచించారు. ప్రస్తుతం మంత్రివర్గంలో ఖాళీపైమంది ఉన్నారు.

శ్రీ అర్స్ రాష్ట్ర గవర్నరు శ్రీ గోవింద నారాయర్‌ను కలసి కన్న పిమ్మట పత్రికా విలేఖరులతో మాట్లాడారు. మంత్రివర్గం విస్తరింపబడుతుందా అని విలేఖరులు ప్రశ్నించినప్పుడు ఆయన మంత్రివర్గం విస్తరింపబడుతుందని సూచించారు.

ఆయన మరొక ప్రశ్నకు జవాబిస్తూ, గవర్నరును తాను చాలా రోజులైల కలుసుకోలేదని, అందువల్ల ఈరోజు ఆయనవద్దకు వెళ్లామని చెప్పారు. "ఆయనను నేను కలుసుకుని నెల రోజులపైనే అయింది. ఆయనను కలుసుకోవడానికి అంతకన్నా కారణం లేదు" అని చెప్పారు.

ఇందిర ఎన్నికతో రాజకీయ మార్పులు: అరసు జోస్యం

బెంగుళూరు, నవంబరు 8: చిక్కమగలూరు ఉపఎన్నికలో పూర్వపు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సాధించిన విజయం వల్ల దేశ రాజకీయాలలో చాలా మార్పులు రాగలదని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్స్ చెప్పారు.

ఏదో ఒక విధంగా ఇప్పటికే గొడవలు ప్రారంభం కావటం చూస్తూనే ఉన్నారు కదా అని కర్నాటక ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంతకుమించి ఆయన ఏమీ చెప్పలేదు.

భయం, నిర్బంధం, ఉద్రిక్తత వలన చిక్కమగలూరు నియోజకవర్గంలో 5 శాతం నుంచి 10 శాతం వరకు ప్రజలు వోట్లు వేయలేదని ఆయన ఆరోపించారు.

చిక్‌మగళూరు ఉప ఎన్నికవల్ల మహా అయితే రెండు కాంగ్రెస్‌ల మధ్య పోరాయింపులు జరుగుతాయి తప్ప జనతాపార్టీ కేమీ డోకా వుండదని ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ వ్యాఖ్యానించారు.

ఈ ఎన్నిక ఫలితానికి తా మేవిధమైన ప్రాధాన్యమూ ఇవ్వబోమని, అది ఇతరులకు చాలా గొప్పగా కనిపిస్తే కనిపించవచ్చు తప్ప తమకు కాదని ఆయన చెప్పారు

శ్రీమతి గాంధిని అభినందిస్తూ సందేశం పంపారా అని ప్రశ్నించగా 'ఎందుకు పంపాలి. ఉప ఎన్నిక సవ్యతంగవచ్చినప్పుడల్లా సందేశం నేను పంపను'' అని ఆయన చెప్పారు

ఇందిరా విజయం: మిఠాయిల పంపిణీ

హైదరాబాదు, నవంబరు 8: చిక్‌మగళూరు నియోజక వర్గం నుండి లోక్‌సభకుజరిగినఉప ఎన్నికలో శ్రీమతి ఇందిరా గాంధి అఖండ విజయాన్ని సాధించినందుకు హర్షాన్ని ప్రకటిస్తూ అంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. నాగేశ్వర రావు యాదవ్ ఇక్కడ పుల్లారెడ్డి నేతి మిఠాయిలు పంచిపెట్టారు.

నియోజకవర్గం వారీగా ఓట్ల వివరాలు

చిక్కమగళూరు లోక్‌సభ నియోజక వర్గంలో 5 వ తేదీన జరిగిన ఉప ఎన్నికలో వోట్లు పోలైనతీరు ఈ క్రింది పట్టికలో చూడవచ్చు.

ఏ. వోటర్ల సంఖ్య, బి. పోలైన వోట్లు, సి. చెల్లిన వోట్లు, డి. ఇందిరా గాంధి, ఇ. వీరేంద్ర పాటిల్, ఎఫ్. ఇండిపెండెంట్లు, జి. చెల్లని వోట్లు.

	ఏ	బి	సి	డి	ఇ	ఎఫ్	జి
బెల్తంగడి	75,391	50,113	57,403	34,375	18,537	4,491	710
కర్కాల	70,696	52,544	52,135	31,621	17,450	3,064	409
శృంగేరి	75,764	59,410	58,842	35,474	20,716	2,652	568
ముదిగెరె	74,686	54,350	53,592	33,628	17,342	2,623	758
చిక్కమగళూరు	74,290	51,833	51,001	28,075	20,375	2,551	832
బిరూరు	70,497	55,819	54,909	26,698	24,783	3,428	910
కడూరు	72,401	56,680	55,745	27,340	24,060	4,345	935
తరికెరె	81,678	64,709	63,915	32,134	28,761	3,019	794
పోస్టల్	—	51	50	31	19	—	1
మొత్తం	595,195	453,509	447,529	249,376	172,043	26,173	5917

ఎన్నిక వోటింపై దర్యాప్తు ప్రసక్తి లేదు: చంద్రశేఖర్

న్యూఢిల్లీ, నవంబరు 8: చిక్‌మగలూరు ఉపఎన్నికలో జనతాపార్టీ ఎందుకు వోడింపోయిందో కారణాలు తెలుసుకోవడానికి దర్యాప్తు ఏమీ జరపబడదని పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. తప్పులు పట్టడం తేలికేనని ఆయన అన్నారు.

ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఉపఎన్నికలో జనతా అభ్యర్థి విజయానికి కృషి చేసిన పార్టీ సభ్యులు మామూలుగా నివేదికలు పంపుతారని చెప్పారు. వారు శక్తివంచన లేకుండా పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేశారని ఆయన అన్నారు.

1977 లోక్‌సభ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి 64,000 వోట్ల తేడాతో గెలిచారని, ఇప్పుడు శ్రీమతి గాంధి 75,000 వోట్ల తేడాతో గెలిచారని, ఈ విజయం శ్రీమతి గాంధి గర్వించదగినంతటి విజయం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

చిక్‌మగలూరు ఉపఎన్నిక ఫలితం ఎన్నో ఘోరాలు చేసిన వ్యక్తిని ప్రజలు క్షమించగలరని తెల్పుతున్నదన్నారు.

అపశకునం: రాజ్ వ్యాఖ్య

అలహాబాదు, నవంబరు 8: చిక్‌మగళూరు ఉప ఎన్నికలో శ్రీమతి గాంధి గెలవడం దేశానికి, భారత జాతికి అపశకునం అని శ్రీ రాజనారాయణ అభివర్ణించారు.

అగిశం వీరప్ప

హైదరాబాదు, నవంబరు 8: చిక్కమగలూరు ఉపఎన్నికలో శ్రీమతి ఇందిరా గాంధి విజయం అనుకున్నదే అయినప్పటికీ దేశంలో పెరుగుతున్న పెట్టుబడుల, మత దోరణులకు వ్యతిరేకంగా పోరాడగలమన్న బడుగు వర్గాల ధృఢనిశ్చయాన్ని పునః పరిశీలించినదని పౌరసరఫరాలమంత్రి శ్రీ అగిశం వీరప్ప ఒక ప్రకటనలోపేర్కొన్నారు.

శ్రీమతి గాంధి విజయం సోషలిజం సాధనకు ప్రధాన శక్తి చిన్నామని ఆయన నర్మించారు.

ఇందిరాగాంధీకి పాస్‌పోర్టు జారీ

న్యూఢిల్లీ, నవంబరు 8: శనివారం 12వ తేదీ నుంచి ఇంగ్లాండును సందర్శించబోయే పూర్వపు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి దౌత్య ప్రతినిధుల కిచ్చే పాస్‌పోర్టును ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక అనివార్యమా?

న్యూఢిల్లీ, నవంబరు 8: చిక్కమగలూరు ఎన్నికలో కాంగ్రెస్‌లో మరోసారి చీలిక అనివార్యంగా కనిపిస్తుంది. ఈ ఎన్నిక విషయంలో పార్లమెంటరీబోర్డు తీసుకున్న నిర్ణయంతోనే అభిప్రాయభేదాలు తలఎత్తాయి. 1977 లో కాంగ్రెస్ చీలి పోయినప్పుడు అధికార కాంగ్రెస్‌లో మిగిలిన వారంతా శ్రీమతిగాంధిని గట్టిగా వ్యతిరేకించిన వారే. ఆటువంటి ఆంధ్రప్రదేశ్ కర్నాటక శాసన సభ ఎన్నికలలోను, అజాంగడ్ పార్లమెంటు ఉప ఎన్నికలలోనూ శ్రీమతిగాంధి ప్రజలలో తనకు గల పలుసకుబడిని నిరూపించుకోవడంలో చాలా మంది ప్రజల తీర్పునకు' అనుసరించి ఆమె పార్టీలో చేరిపోవడం జరిగింది. ఇప్పుడు చిక్‌మగళూరు ఎన్నిక వచ్చేసరికి మిగిలిన కాంగ్రెస్‌లో మరో బలమైన వర్గం శ్రీమతి గాంధి నాయకత్వాన్ని అంగీకరించడానికి అభ్యంతరం లేని వైఖరిని వ్యక్తం చేస్తోంది. చిక్‌మగళూరు ఎన్నికలో కాంగ్రెస్ వారిలో కొందరు శ్రీ వీరేంద్రపాటిల్‌కు మరికొందరు శ్రీమతి గాంధీకి తమ తమ ఇష్టానుసారం ప్రచారం చేశారు. ఈ విషయంలో పార్లమెంటరీ బోర్డు సలహాను శ్రీమతి గాంధి వ్యతిరేకులు శాంతపరచేయలేదు.

చీలిక తరువాత శ్రీమతి గాంధి నాయకత్వానికి సవేమిలా అంగీకరించబోమని స్పష్టం చేసిన శ్రీ వై. బి. చవాన్ వైఖరి ఏమిటో ప్రస్తుతం తెలియనప్పటికీ ఆయన కూడా కొంత చల్లబడినట్లే కనిపిస్తోంది. అది నుంచి శ్రీమతిగాంధి శ్రేయోభిలాషులు వుంటూ ఆ మధ్య స్వంతంగా మారిన శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ కూడా ఈ మధ్య శ్రీమతిగాంధిని వ్యతిరేకిస్తున్న సూచనలు సమీకనిపించడం లేదు పోతే డా. కరణ్‌సింగ్ శ్రీయుతులు చంద్రజిత్ యాదవ్, బహుగుణ, కె. వి. రఘుసాహెబ్, ఎస్. సి. మజుందార్, వి. కృష్ణచంద్ర దేవ్, ఆర్. కె. సిన్హా, జీత్ సింగ్ ప్రభృతులు మాత్రం ఇందిరాగాంధి వ్యతిరేక దోరణిని మార్చుకోదలచినట్లు కనిపిస్తోంది.

శ్రీమతిగాంధి విజయానికి సంతోషించాలో దుఃఖం చేయాలనే అర్థంతో పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయాన్ని పలువ్యతిరేకిస్తూ ఈ విషయం గురించి చర్చ జరపడానికి ఒక సభను ఏర్పాటుచేశారు. చిక్‌మగళూరులో శ్రీమతి గాంధి గెలిచినందువల్ల ఈ సభను జరిపితీరాలనే నిర్ణయం మరింత బలపడినదని వీరు ప్రకటించారు. కాంగ్రెస్ (ఐ) కి, జనతాపార్టీకి ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ రూపొందవలసిన అవశ్యకతను ఇది మరింత రుజువు చేస్తోందని వీరు చెప్పారు. ప్రస్తుతం సక్లవాతం వచ్చినట్లు పడివున్న పార్టీలో చైతన్యం, చురుకుదనం కలిగించాలని వారు అంటున్నారు.

ఒకవేళ అధిక సంఖ్యాకులు శ్రీమతిగాంధిని బలపరచినప్పటికీ ఏపార్టీ ఎందులో కలవాలనే ప్రశ్న వుండనే వున్నది. సమైక్యత అనేది కాంగ్రెస్ పతాకం క్రింద మాత్రమే సాధ్యమని పార్టీ అధ్యక్షులు శ్రీ స్వరన్‌సింగ్ స్పష్టం చేశారు. విలీనం జరిగితే కాంగ్రెస్ పార్టీ పోయి కాంగ్రెస్ (ఐ)లో కలవాలని ఆయన అభిప్రాయం. అయితే శ్రీమతి గాంధికి పార్టీ నాయకత్వం అప్పగించినప్పుడే ఇది సాధ్యపడుతుంది. అది జరిగితే చుట్టుతిరిగి మళ్లీ మొదటికే చేరుకున్నట్లు కాగలదు. గతంలో లాగే తమదే కాంగ్రెస్ అని పార్టీలో శ్రీమతి గాంధి విజయాన్ని పార్టీలో చేరుకున్నవారుకూడా ఇంకా ఇందుకు ఆమెకు రావచ్చు.

రాజీపడే పరిస్థితికి చేరినట్లు కన్పించదు. ఆటువంటి పరిస్థితికాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు గురించి అనుమానం తమ భవిష్యత్తు గురించి ఆకాంక్ష గలవారు ఆమెపార్టీలో చేరవచ్చు. అదే జరిగితే కొంతకాలానికి కాంగ్రెస్ అని తమదే కాంగ్రెస్ అని శ్రీమతిగాంధి రుజువు చేసుకునే అవకాశం ఇందుకు రావచ్చు.

ఏది ఏమైనప్పటికీ చిక్‌మగళూరు ఎన్నికతో కాంగ్రెస్‌లో భేదాభిప్రాయాలు పరాకాష్టకు చేరుకున్నాయనేది నిర్వివాదాంశం. కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ లక్ష్మన్ ఈ ఎన్నిక ఫలితం కాగానే శ్రీమతి గాంధి నాయకత్వంలో మాత్రమే కాంగ్రెస్ తిరిగి పటిష్టమైన సమైక్య పక్షంగా రూపొందగలదని ప్రకటించారు. దీని వల్లనే ఉభయ కాంగ్రెస్‌ల ఐక్యతకోసం కాంగ్రెస్‌వాదులంతా ఏకోన్ముఖంగా పని చేయవలసిన ఆవశ్యకతేంటి చెల్లమైనదని ఆయన అన్నారు.

పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ దేవేంద్ర ద్వివేది శ్రీమతి గాంధి లేని పార్లమెంటు దేశంలోర వాస్తవ రాజకీయ పరిస్థితికి సరి బింబం కాబోదన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో శ్రీమతి గాంధి ఎన్నికను ఒక వర్గం పార్టీపరంగా మలో వర్గం కాంగ్రెస్ తన వ్యక్తిత్వాన్ని నిలుపుకోవాలి అంటోంది. 20 మంది ఏ. ఐ. సి. సి. సభ్యులు శ్రీమతి గాంధివిజయం పట్ల సంతోషితేకాన్ని వ్యక్తం చేశారు. అయితే సి. సి. సి. అధ్యక్షురాలు శ్రీమతి ముఖర్జీ మాత్రం పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తప్పు అనే తాము భావిస్తున్నట్లు చెప్పారు.

వివిధ రాజకీయ పక్షాల ముఖ్యమైన నాయకులు పార్లమెంటులో వుండటంవల్ల ప్రజాస్వామ్య శక్తులు బలపడతాయని పార్టీ అధ్యక్షుడు శ్రీ స్వరన్‌సింగ్ చిక్‌మగళూరు ఎన్నిక గురించి వ్యాఖ్యానం చేశారు. శ్రీమతి గాంధి ఆమె పార్టీకి, పార్లమెంటరీ విధానానికి నాయకురాలని, ఆమె ఇప్పుడు పార్లమెంటులో తమ పార్టీ వారిని తగు విధంగా నడిపించుకో గలుగుతారని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లా అభినందనలు

శ్రీనగర్, నవంబరు 8: జమ్మూ—కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లా, ఆయనసతి, శ్రీమతి గాంధి చికమగలూరు ఉప ఎన్నికలో గెలుపొందినందుకు ఆమెను అభినందిస్తూ ఒక టెలిగ్రాం పంపారు.

77 వేల ఓట్ల ఆధిక్యతతో ఇందిర విజయం

చిక్కమగళూరు, నవంబరు 8: మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చిక్కమగళూరు లోక్ సభ స్థానాన్ని, సమీప జనతా ప్రత్యర్థి శ్రీ వీరేంద్రపాటిల్ పై

77,000 వోట్ల ఆధిక్యతతో గెలుచుకున్నారు.

గత ఏడాది ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నియోజక స్థానంలో శ్రీమతి గాంధి 55 వేల వోట్ల తేడాతో వోడి పోయారు. చిక్కమగళూరులో శ్రీమతి గాంధి విజయం కాంగ్రెస్ (ఐ) పార్టీ ఆధీనంలో స్థానంలో తిరిగి ఏర్పడినదని చెప్పాలి. శ్రీమతి గాంధికి ఈ నియోజక స్థానంలో మొత్తం 2,49,376 వోట్లు వచ్చాయి.

కర్నాటక మాజీముఖ్యమంత్రి జనతా అభ్యర్థి శ్రీ వీరేంద్రపాటిల్ 1,72,043 వోట్లు సంపాదించారు.

చిక్కమగళూరు ఎన్నికల ప్రచారం జరిగినంత ఉధృతస్థాయిలో ముప్పేన్నడు లేనంత ఎన్నికల ప్రచారం జరుగలేదు.

న్యాయస్థానంలో అనేక అంశాలను ఎదుర్కొనియు శ్రీమతి గాంధి ఇప్పుడు పార్లమెంటుసభ్యురాలుగా బ్రిటన్ సందర్శించబోతున్నారు.

ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి చిక్కమగళూరు ఎన్నిక పెద్దగా పట్టించుకోక పోయినప్పటికీ జనరాపార్టీ టిక్కెట్లో రణజీత్ విజయానికి కృషిచేసింది శ్రీ పాటిల్ వోటమి పార్టీ నాయకులను దిగ్భ్రాంతి కలగించలేదు కాని, ఆశ్చర్యం కలగ చేసిందనే చెప్పారు. శ్రీమతి గాంధి ఎన్నిక ప్రభావం పార్టీ పైన గాని, దేశంపైగాని ఏమీ ఉండబోదనే ప్రధాని వైఖరిని ఇప్పుడు వారు కూడా అనుసరిస్తున్నారు.

జనతా అభ్యర్థి శ్రీ వీరేంద్రపాటిల్, శ్రీమతి గాంధికి అభినందన సందేశం కూడా పంపారు. అయితే ప్రజాస్వామ్య విలువలకోసం తాము జరిపిన పోరాటం నీళ్లుగమనడం పట్ల ఆయన నిరాశను, విస్మయాన్ని వెలిబుచ్చారు.

మంగళవారం రాత్రికే ఉదుతుందని భావించిన చిక్కమగళూరు ఎన్నిక ఫలితం బుధవారం ఉదయం 8 గంటలకుగాని రిటర్నింగ్ అధికారి శ్రీ కె. పి. పాండే ప్రకటించలేదు.

కేవలం అరవైమంది వోట్లకు సంబంధించి తెల్కి సరిపోక ఎన్నికల ఫలితాన్ని ప్రకటించడంలో గంటలకుపైగా జాప్యం జరిగింది.

"నాకు సంతోషంగాని, ఆశాభంగంగాని ఏమీలేదు, చేతులజోడించి వోటర్లందరినీ స్వయముగా కలుసుకున్నాను, ఫలితం వెరుగా వున్నది. వోటమిని సరిదారాగాని అనుకుంటున్నాను" అని శ్రీ పాటిల్ పి.టి.ఐ విలేఖరితో అన్నారు.

నిబ్బరంనాశంవోటమినిఆమోదిస్తున్నానని అభ్యర్థిత్వాన్ని అంగీకరించే సమయమున. మనసులో ఒక అంశమే ఉన్నది—ప్రజాస్వామ్య విలువల పట్లనా విశ్వాసాన్ని ప్రజలకు తెలియజేయడం ఎవరిపట్లా ఎట్టి ద్వేషం లేకుండా రాజయాన్ని వినయంతో స్వీకరిస్తున్నాను

కర్ణాటకకు, ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు కార్యకర్తలకు, యువకులు రాత్రి, పగలు అహోరాత్రాలు విజయముకోసం శ్రమించి

తమ విజయం కోసం శ్రీ జార్జ్ ఫెర్నాండెస్ కృషిని తాను ఎన్నడూ మరచి పోలేనని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి గెలిస్తున్నారనే వార్త అందుతుండగానే మంగళవారం రాత్రే చండీగఢ్‌లో శ్రీ కేదరనాథ శర్మ నాయకత్వంలో కాంగ్రెస్ (ఐ) మద్దతు దారులు పూరేగింపు జరిపి స్వీట్లు పంచి పెట్టారు.

ఇందిరపై షా కమిషన్ కేసు విచారణ: హైకోర్టు స్టే

న్యూఢిల్లీ, నవంబరు 8: షా కమిషన్ ముందు సాక్ష్యం చెప్పడానికి నిరాకరించినందుకు శ్రీమతి గాంధిపై కమిషన్ దాఖలుచేసిన కేసులో ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జరుపుతున్న విచారణను నిలుపుచేస్తూ ఢిల్లీ హైకోర్టు 'స్టే' ఇచ్చింది.

చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ సి. కె. జైన్ విచారణ కార్యక్రమాన్ని రద్దు చేయాలని కోరుతూ శ్రీమతి గాంధి పెట్టిన రెండు పిటిషన్లను జస్టిస్ చావ్లా ఆలకించి తీసుకున్నారు.

శ్రీమతి గాంధి ఈ నెల పదవ తేదీన విదేశాలకు వెళ్లటానికి ముందు 9 వ తేదీన ఆమె ప్రకటన నమోదుకు నిర్ణయించారు. తమ ప్రయాణానికి ముందు ఇలాటి ప్రకటన చేస్తామని ఆమె కోర్టుకు మాటఇచ్చారు.

దిగువ కోర్టు విచారణపై 'స్టే' ఇవ్వడం అంటే, విదేశాలకు వెళ్లడానికి అనుమతి పొందేందుకుగాను ప్రకటన చేస్తానని ఆ కోర్టుకు ఇచ్చిన మాటను తప్పించుకోవడానికి అవకాశం ఇవ్వడమేనని షా కమిషన్ న్యాయవాది శ్రీ మాటిక్ వాదించారు.

అయితే ఈ వాదనలో జస్టిస్ చావ్లా ఏకీభవించ లేదు. దిగువ కోర్టుకు శ్రీమతి గాంధి ఇచ్చిన హామీలో ఎగువ కోర్టుకు అప్పీలు చేసుకునే అధికారాన్ని కదులుకోవడమనే అంశం లేదని అయన చెప్పారు.

ఆహ్వానము

ది. 10-11-78 వ తేది శుక్రవారం సా. 4 గంటలకు విజయవాడ—హైదరాబాద్ రోడులోని గొల్లపూడి వద్ద మాచే నిర్మించబడిన డీసెల్ ఆయిల్ బంకును ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామాత్యులు గౌ॥ శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి గారిచే ప్రారంభోత్సవం జరుపబడును.

వ్యక్తి గతముగా ప్రతివారికి ఆహ్వానము సంపుట సాధ్యపడనందున యిదేఆహ్వానముగా భావించి లారీయజమానులందరూ తప్పక విచ్చేయ ప్రార్థన.

ఇట్లు,
ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మోటార్ స్పేర్ పార్ట్స్ కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్,
విజయవాడ—2.

ది ఫెర్టిలైజర్స్ & కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలలో మా ఎరువులు, విక్రయించుటకై మా డిస్ట్రిబ్యూటర్లుగా నియమించబడుటకు షెడ్యూల్‌కులం/షెడ్యూల్ తెగలకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆసక్తిగలవారు ఏరియా మేనేజర్, ఫ్యాక్ట్ లిమిటెడ్, 11—5—460/2, రెడ్‌హిల్స్, హైదరాబాదు—500001 వారిని సంప్రదించవచ్చును.

తేది: 4.11.78 ఏరియా మేనేజర్-ఇన్‌చార్జి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

Proceedings No. CCL/111/F. 2(S)/1300/78. Dt, 26.10.78

"Guniting the front face of Donkarayi Dam" Lower Sileru Hydro Elecric Scheme, పనినిచేయుటకై అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండరు' తేది 30—12—78 వాడు మ. 2 గం.లకు డిప్యూటీ సెక్రటరీ, ఏ.పి. ఎస్.పి. బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాదు—500049 వారిచే అందుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు మ. 3 గం.లకు సూపరింటెండింగ్ ఇంజనీరు (డిజైన్స్ & ప్లానింగ్స్) వారిచే చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయం వద్ద తెరువబడును.

పనిపూర్తికి కాలపరిమితికి 5 నెలలు ఆసక్తి గల టెండరుదారులు టెండరు డాక్యుమెంట్లను వాటి ఖరీదు రు. 104.50 (నూట నాలుగు రూపాయలు మరియు ఏబది పైసలు మాత్రం)లను పే ఆఫీసర్, ఏ. పి. ఎస్.ఇ. బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 వారిపేర్న డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి చీఫ్‌ఇంజనీరు (సివిల్) వారి కార్యాలయము, ఏ. పి. ఎస్.ఇ. బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049నుండి లేదా పనిరోజులలో 15—12—78 నుండి 23—12—78 వరకు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. సాధారణంగా టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు. అయితే టెండరుదార్లు కోరిన పక్షంలోం పోస్టులు ఖర్చుల నిమిత్తం రు. 15 లను అదనంగా చెల్లించిన పక్షంలో పంపబడును. అయితే టెండర్లు ఆలస్యంగా అందుకొన్నపుడు డిపార్టుమెంటు బాధ్యత వహించరు. ఒక సారి చెల్లించిన టెండరు షెడ్యూళ్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి చెల్లింపబడదు. ఇతరవిధములైన సమాచారం కావలసినచో చీఫ్ ఇంజనీరు (సివిల్) వారి కార్యాలయము నందు లభించును.

స్పెసిఫికేషన్ నెం. C—575/LS—134/78

కె. సుంకి రెడ్డి,
చీఫ్ ఇంజనీర్ (సివిల్)

Lr. No. 1642/78-1

సదరన్ ట్రాన్స్‌ఫార్మర్స్ అండ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

Stel

(ఎ. ఐ. డి. సి, & ఎన్. జి. ఇ. ఎస్ యొక్క సమన్వయ కార్యక్రమం.)

టెండరు నోటీసు

పని స్వభావము	: స్టీలుతో ఫ్యాక్టరి మరియు అనుబంధం భవనముల నిర్మాణం.
స్థలము	: తిరుపతి, రేణిగుంట రోడ్డు మీద తిరుపతి సమీపంలో
సుమారు ఖరీదు	: రు. 25.0 లక్షలు.
పూర్తిచేయు కాలము	: 10 కాలెండర్ నెలలు.

పారిశ్రామిక యూనిట్ల నిర్మాణమునందు అనుభవం గలిగి, రాష్ట్ర పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్. రైల్వేల యందు 1 తరగతి నందు రిజిస్టరైన కాంట్రాక్టర్ల నుండి, మరియు పేరుగల సంస్థల నుండియూ యీ క్రింది వివరములు తెలుపుతూ, టెండరు డాక్యుమెంట్ల జారీకై తేది 25 నవంబరు 1978 నాటికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. సర్టిఫికేట్లతో పాటుగా ఆర్థిక వనరులు.
2. గత 3 యేండ్ల కాలమందు తాము చేపట్టిపూర్తి చేసిన పనులు, ప్రస్తుతం తాము చేపట్టి యున్న పనులు మరియు అవి ఏ ప్రధాన ఇంజనీర్ల (చిరునామాలు తెలుపవలెను.) పర్యవేక్షణలో నిర్వహించినది తెలుపవలెను.)
3. టెండరుదారుని యొక్క సహకారం, మూలధనం, రిజిస్ట్రేషన్, వ్యాపార స్థలం వగైరాలు.
4. పనికి ఏర్పాటు చేయుటకై టెండరుదారుని యొద్దగల నిర్మాణపు సామగ్రి వియుమించుటకు ఉద్దేశింపబడిన అర్హులైన సాంకేతిక వనివారు.
5. ఏదైన రాష్ట్ర లేదా కేంద్రప్రభుత్వ సంస్థల యందు ఒకవేళ రిజిస్టరై వున్నయడల వాటి వివరాలు.

ఈ పనికై ఎన్నికకాబడిన టెండర దార్లను మాత్రమే ఎస్. టి. ఇ. ఎల్. వారిచే టెండరు డాక్యుమెంట్లు తేదీ 2 డిశంబరు 1978 నాటి వరకు జారీ చేయబడును. టెండర్లు తేది 23 డిశంబరు నాడు లేక అంతకుముందుగా దాఖలుపర్చవలెను.

[సం] ఏ. వి. కిషోర్
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
పరిశ్రమ భవనం,
ఫతే మైదాన్ రోడ్, హైదరాబాదు—500029.

తెలుగు అకాడమీ

హిమాయత్‌నగర్, హైదరాబాదు.

కావలెను

డిప్యూటీ డైరెక్టర్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతపుస్కేలు అకాడమీని నిబంధనల ప్రకారం అనుమతించు మామూలు అలవెన్సుతో పాటు రు. 1100—50—1600. ప్రస్తుతం ఈ శాఖ తాత్కాలిక పద్ధతిపై భర్తీ చేయబడును. అయితే స్థిరపచబడవచ్చును. అభ్యర్థులు ఈ క్రింది అర్హతలు గల్గి వుండవలెను.

అర్హతలు - ముఖ్యంగా కావలసినవి :

1. తెలుగులో I వ లేదా II వ తరగతి ఎం.ఎ. డిగ్రీ.
2. పిహెచ్. డి.
3. సంస్కృతంలో చక్కని పరిజ్ఞానము మరియు
4. కాలేజీలో 10 సం.లకు తగ్గని బోధనానుభవం.

వుండవలసినవి :

1. తెలుగు వ్రాయుటలో మరియు ఎడిటింగ్ చేయుటలో అనుభవం.
2. ఎడ్యుకేషన్ నందు బి. ఇ. డి. లేదా డిప్లొమా

వయస్సు :

35 సం.లకు తగ్గకుండా మరియు 5 సంవత్సరాలకు మించికుండ వుండవలెను.

ఈ క్రింది వివరాలను తెల్పుతూ దరఖాస్తులు డైరెక్టర్, తెలుగు అకాడమీ, 3—5—895, హిమాయత్‌నగర్, హైదరాబాదు — 500029 ఆం.ప్రదేశ్ కు తేది. 25—11—1978 నాడుగాని లేక అంతకుముందుగాని చేరవలెను.

1. పేరు మరియు చిరునామా.
2. వయసు మరియు పుట్టిన తేది.
3. అర్హతలు 4. ప్రత్యేకతలు, ఏవైనావుంటే
5. బోధనా, పరిశోధన మరియు ఇతర అనుభవము.
6. మాతృభాష. 7. ఇతర భాషలలో పరిజ్ఞానం మరియు
8. ప్రచురింపబడిన పుస్తకములు లేదా పత్రములు వగైరా.

పై 2, 3, 4, & 5 అంశములకు సంబంధించి నిదర్శనమునకై నిదర్శనముగా సర్టిఫికేట్ల నకళ్ళను దాఖలు పర్చవలెను. ఒరిజనల్ సర్టిఫికేట్లను ఇంటర్వ్యూ సమయంలో దాఖలు పరచవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు టి.ఏ. మరియు డి.ఏ. చెల్లించబడదు. ప్రస్తుతం సర్వీసులో గల అభ్యర్థులు తమ దరఖాస్తులను తాము అధికారు ద్వారా పంపవలెను.

[సం] ఎస్. వెంకటస్వామి,
తెలుగు అకాడమి.

భారత ప్రభుత్వము

మిలిటరి ఇంజనీర్ సర్వీసెస్

సికింద్రాబాదు వద్ద గల ఎఐఇ బి/ఆర్ (సౌత్) నెం. 1 సబ్—డివిజన్‌లో రోడ్లకు మరమ్మత్తులు చేయుటకు గాను టెండర్లు జారీ చేయుటకై తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు గ్యారిసన్ ఇంజనీర్ (సౌత్), ముడ్‌ఫోర్ట్, సికింద్రాబాదు—500003 వారిచే 15.11.78 వరకు కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 1.98 లక్షలు. ధరావతు సొమ్ము రూ. 9,900. ఇతర వివరములకు 8.11.78 న తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683(1170)/78

అపూర్వమైన పోటీ

వద్దు! మీకు అనుమానం పొందండి! పెద్ద బహుమానం

సేజ్ రు. 3/— పంపండి.
మంచి పుస్తకం పొందండి, వివరాలు చూడండి. ఆలోచనకు పదును పెట్టండి.
రు. 1000/— బహుమతి గెలవండి.
ఆలస్యించకండి.
డిశంబరు 1 ఆఖరు తేదీ.

సి. వి. ఎన్. ధన్, కార్యదర్శి,
కల్చరల్ ఫోరమ్ ఆఫ్ గుంటూరు,
బ్రాడీపేట, గుంటూరు—2.

suvarna

ఈ నెలే కొని
రూ. 25/-ఆదా చేసుకోండి.
ఒక్కసారి దయచేయండి.
నవభారత్ ఫ్యాన్సీ & జనరల్ స్టోర్స్,
మెయిన్‌రోడ్, సూర్యాపేట.
నల్గొండ జిల్లా.

MCS/KF/904 TEL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశుసంవర్ధక శాఖ

టెండరు నోటీసు

కృష్ణా జిల్లా, గన్నవరం తాలూకా, కేసరపల్లి గ్రామములోని మృత పశు వినియోగకేంద్రము నందలి డ్రైనేజి పంపులు, మోటార్లు అందలి మోటినికల్ మరియు ఎలక్ట్రికల్ పార్టులో రిపేరు చేయుటకు 1978—79 వ సంవత్సరమునకు ఈ క్రింది అడ్రసు వారిచే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి

టెండరు ఫారము టెండరు షెడ్యూలుతో కలిపి రూ. 5.20లు (అక్షరాల అయిదు రూపాయలు ఇరువది పైసలు) మాత్రము స్వయముగా గాని, మనియార్డరు ద్వారా గాని చెల్లించి పొందవచ్చును. పై అంబుటమునకు రూ. 1000 లు అక్షరాల వెయ్యి రూపాయలు మాత్రము ధరావతు సొమ్ముం చెల్లించ వలెను. టెండరు పొందినవారు మొత్తము టెండరు సొమ్ములో 10 వ. వంతు సొమ్ము సెక్యూరిటి డిపాజిట్ చెల్లించవలెను.

సీలువేసిన టెండరు ఫారములు తేది 15.11.78వ తేది సాయంత్రము 3.00 గంటలలోపుగ యీ క్రింది సంతకముదారునకు చేరవలయును. సీలు వేసిన టెండర్లు అదే రోజుం సాయంత్రము 4—00 గంటలకు తెరువబడును.

అసిస్టెంటు డైరక్టర్ (ఎ.హెచ్.)
మృత పశు వినియోగ కేంద్రము
కేసరపల్లి, బేకన్ ఫ్యాక్టరీ పోస్టు
గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా.

DIPR No. 960/Advt/78

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ

గవర్నమెంటు సా మిల్లు డివిజను - రాజమండ్రి

మారుజాతి-కోత కలప మరియు కోత వంటచెరుకు

వేలము నోటీసు

1977—78 సం. వేలం నోటీసు నిబంధనల ననుసరించి క్రిందిగువ మారుజాతి కోత కలప, కోత వంటచెరుకు యీ దిగువ పంతకము చేసిన వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని ఆయా తేదీలలో గవర్నమెంటు సామిల్లు ఆవరణలో బహిరంగముగా వేలం చేయబడును.

తేది	సమయం	వేలం చేయు ఫలసాయము
6—11—78, 13—11—78, 20—11—78, 27—11—78	ఉదయం 9 గం.	సుమారు 300 ఘ.మీ. నానాజాతి కోత కలప లాట్లు వారీగా ప్రతివేలంకు, మరియు రైల్వే స్లీపర్లు, స్పెషలు స్లీపర్లు 300 మి. మీ. × 225 మి.మీ. × 28 మీ.
6—11—78, 20—11—78	ఉదయం 11 గం.	మారుజాతి కోత వంట చెరకు 200 ఘ.మీ.

(సం) వీ. పి అవస్థే
జిల్లా అటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

DIPR No. 964/Advt/78

హైదరాబాదు బాలాగుడా రైల్వేస్టేషన్ దగ్గర తూ పెల 7వ నంబ్రాడు పాసింజరు, లోకల్ రైలు ఢీకొన్నప్పటి దృశ్యం.

బెంగుళూరు-గుంతకల్లు రైల్వే ప్రయాణికుల దుస్థితి

గుంతకల్లు, నవంబరు 8:

ఉదయం వేళల్లో బెంగుళూరు—గుంతకల్లు మధ్య ప్యాసింజరు రైలు లేనందున ఈ రెండు స్టేషన్ల మధ్యగల చిన్న, పెద్ద రైలు స్టేషనులలో ఎక్కడిగే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

ఉదయం 8 గంటలకు బెంగుళూరు నుండి బయలు దేరి గుంతకల్లువరకు నడిచే ఒక ప్యాసింజరు ఏర్పాటు చెయ్యవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని రైలుప్రయాణికులు కోరుతున్నారు.

"బెంగుళూరు— సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్" తర్వాత సాయంత్రం వరకు గుంతకల్లుకు రైళ్ళు లేవు. ఎక్స్‌ప్రెస్ రైళ్ళు చిన్న స్టేషన్లలో ఆగవు. పెద్ద స్టేషన్లలో ఇవి ఆగినా వాటిలో నిలబడానికి కూడా చోటు ఉండదు.

బెంగుళూరు—హిందూపురంప్యాసింజరును జిల్లా కేంద్రమైన అనంతపురం దాకా పొడిగించాలి. బెంగుళూరు నుండి సాయంకాలం 6—45 గంటలకు బయలు దేరి హిందూపురానికి రాత్రి 9.20 కి వచ్చిన బండి వెళ్లవారేదాకా ఇక్కడే ఉండిపోతోంది.

ఆబండి వృథాగా హిందూపురంలో ఉండడం బదులు హిందూపురం నుండి 64 మైళ్ళు దూరంలోని జిల్లా ప్రధానపట్టణం అనంతపురం వరకు ఆ బండిని పొడిగించి మరలా అదే బండిని బెంగుళూరుకు నడిపిన అక్కడి ప్రయాణికులకు ఇబ్బందిఉండదు.

దక్షిణమధ్య రైల్వే అధికారులు వెంటనే ఈ మార్పులను ప్రవేశపెట్టి చిన్నస్టేషన్ల నుండి ప్రయాణం చేయు రైల్వేప్రయాణీకులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతరాల నిర్మూలన ముర్రార్జీ పిలుపు

ఆగర్తలా, నవంబరు 8:

మనిషికి మనిషికీ, కులానికి కులానికి మధ్యనగల అంతరాలను నిర్మూలించవలసిందిగా ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ విజ్ఞప్తి చేశారు. ఇక్కడ జరిగిన పన్నానానికి సమాధానం చెబుతూ, సమాజంలో ఈ తేడాలు తొలగే వరకు ఈ లక్ష్యసాధనకై ప్రయత్నం కొనసాగుతుందని ఆయన చెప్పారు.

ఇక్కడే ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి సమైక్యంగా వుండవలసిన అవశ్యకతను ఆయన వివరించారు.

స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలతో సహా అన్నిపార్టీలూ చిన్నాభిన్నమైపోయాయని ప్రధాని అన్నారు. అయితే జనతాపార్టీ ప్రజాస్వామ్య శక్తులను సంఘటితం చేయగలదని, ఏ పరిస్థితిలోనూ విలిపోదని ఆయన చెప్పారు.

దండావతే 12 న గుంతకల్ సందర్శన

హైదరాబాదు, నవంబరు 8:

రైల్వేమంత్రి ప్రొఫెసర్ మధూదండావతే ఈనెల 11వతేదీ రాత్రి ఢిల్లీనుంచి హైదరాబాద్ వస్తారు. అదేరాత్రి ఆయన సికింద్రాబాద్ నుంచి బయలుదేరి రైలులో గుంతకల్ వెళతారు. ఆమరునట రోజు ఉదయం ప్రొఫెసర్ దండావతే గుంతకల్‌లో రైల్వే అనుసంధాన విస్తరణకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 15కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీహాలుకు లయన ప్రారంభోత్సవం చేస్తారు. ఆ సాయంత్రం గుంతకల్‌లో దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ సంఘం వార్షిక సమావేశాన్ని ఉద్దేశించి రైల్వేమంత్రి ప్రసంగిస్తారు.

ప్రజలకు సుబ్బరాజు కృతజ్ఞత

హైదరాబాదు, నవంబరు 8:

జనతా పార్టీ ధరణా కార్య క్రమానికి ప్రజలు మద్దతు ప్రోత్సాహం ఇచ్చినందుకు పార్టీరాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ ఎ. వి. ఎస్. సుబ్బరాజు కృతజ్ఞత ప్రకటించారు. హెక్టారు సాధించే వరకు పార్టీ విశ్రమించబోదని తెలిపారు. అవసరమయితే సత్యాగ్రహం కడుపురుందని సూచించారు.

న్యూఢిల్లీ, నవంబరు 8:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పెషల్ కమిషనరుగా శ్రీ టి. వి. రాజేశ్వర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకాలం ఇంటెలిజెన్స్ బ్యురోలో పనిచేస్తూవున్నారు. శ్రీ ఎస్. జి. కామత్‌ను ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ చీఫ్ సెక్రటరీగా బదిలి కాబడినందున ఆయన స్థానంలో శ్రీ రాజేశ్వర్ నియమితులయారు.

EDUCATIONAL

టేడిమో, ట్రాన్సిస్టర్ మెకానిజం తెలుగులో పోస్టల్ ట్యూషన్. వివరములకు 1 రూ. పంపుము. Vimal Radio & T.V. Institute, Vidyadharapuram, Vijayawada—1.

వరంగల్ జిల్లా పె. బ. తరగతుల మహాసభ

హనుమకొండ నవంబరు 8:

వరంగల్ జిల్లా వెనుకబడిన తరగతుల మహాసభను ఈ నెల 26 న ఇరుపాలని ఇటీవం ఇక్కడ జరిగిన వెనుక డిన తరగతులు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించటం జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ వి. వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. ఈమేరకు బదు స్థాయిలో సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ సంఘాలు ఈ నెల 17 న సమావేశమై వెనుకబడిన తరగతుల మెరుగుదలకు చేపట్టిన చర్యలను గురించి చర్చిస్తాయి.

శ్రీ ఎల్. ఎస్. రాజు సమావేశంలో ప్రసంగిస్తూ కుల ప్రాతిపదికపై కాకుండా వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. శ్రీ మాచర్ల సత్యనారాయణ శ్రీమాచర్ల జగన్నాథం ఎం. ఎల్. ఏ.) శ్రీ అలెళ్ళ బుచ్చయ్య (ఎం. ఎల్. ఎ.) శ్రీ బి. ఇయ్యి ప్రసంగించారు. (స్వ. వి.)

లాయరుస హాయం కోరేందుకు బిల్లాకు గడువు

న్యూఢిల్లీ నవంబరు 8:

చోప్రా పిల్లల హత్య కేసులో తమవరపున వాదించేందుకు ప్రభుత్వం ఖర్చులో న్యాయవాదిని నియమించాలేనో తేల్చుకోడానికి బిల్లా రంగాలకు 10వ తేదీ వరకు గడు ఇచ్చారు

వెబదట్లో తన తరపున తానేవాదిస్తానని బిల్లా అన్నాడు కాని, అదనపు సెషన్సు జడ్జి శ్రీ డి. సి. అగర్వాలా చేసిన ఈ సూచనను గురించి ఆలోచించడానికి బిల్లా ఇప్పుడు అంగీకరించాడు ఇందుకు వారంగడువు నిచ్చిన పక్షంలో శుక్రవారం నాడు ఈ కేసుకు సంబంధించిన ఛార్జీలు రూపొందించే పని మొదలుపెడతామని కూడా వారికి అగర్వాలా తెలియచేశారు.

6 వ ప్రణాళికలో సేవింగ్ ద్వారా 3150 కోట్ల సేకరణ

కొచ్చిన్, నవంబరు 8:

ఆరవ ప్రణాళిక 78—83 కాలంలో జాతీయ పొదుపు ఉద్యమం ద్వారా రూ. 3,150 కోట్లు సేకరించాలని భారత చీఫ్ లాక్షోండీప్ భారత ప్రభుత్వ జాతీయ పొదుపు సంచాలకుడు కోయిన్ ప్రకటించారు. కేరళ రాష్ట్ర పోస్టల్ సేవింగ్స్ బ్యాంకు సర్కిల్ వారికి ఇచ్చారు.

గత సంవత్సరం ఉత్తర ప్రదేశ్ రూ. 75 కోట్ల పనులు చేసి ప్రథమ స్థానం సంపాదించుకొంది, తరువాత పశ్చిమబెంగాల్ రూ. 69 కోట్ల సేకరించి ద్వితీయ స్థానం తెచ్చుకొందని ఆయన వెల్లడించారు.

ప్రకటన

ఉప్పుడుబియ్యం మిల్లు శీజా ప్రకటన.

గుడివాడ [కృష్ణా జిల్లా] రైల్వేస్టేషన్ కెట్టలన్ కెనాల్ క్రాసింగు వద్ద మెయిన్ రోడ్‌ను ఆనుకొని శ్రీ రామలింగాయ్య రా & బాయిల్డ్ రైసు మిల్లు, అమ్మపేరుతో వ్యవహరించబడుతూ ఉన్నట్టి, మనసారా రెండున్నర యకరముల స్థలములో నిర్మించబడి లంబాషైర్ బాయిలర్, డబుల్ కాంపౌండు మార్టల్ 3. సిల్కాసు లుంబాన్, విశాలమైన ఇకటిన్నర యకరము కర్లసు ఉడుకు కుండీలు, మూడు పెద్దరాట్లు, పాలగు పొల్లరులు, రెండు పాలిషుకోనలు, లుంబకూడా ఎలివేటర్లు, పగ్గాలు అమర్చబడి యబండి నుంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నట్టి ఉప్పుడుబియ్యం మిల్లు రెండుసంవత్సరములు కాలము అద్దెకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు వెంటనే లేదా దినుక పొరిని సంప్రతించగలరు.

ఇట్లు,
గుడివాడ, కొండపల్లి గురుమూర్తిరెడ్డి
తేది. 5.11.78 „ బ్రహ్మానందరెడ్డి,
„ రామిరెడ్డి.

టెక్నికల్ ట్రైనింగ్

సూపర్నెంటెండెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌వారిచే నడుపబడుచున్న 1. అగ్రికల్చర్ 2. డ్రాయింగ్ 3. టైప్‌రైటింగ్, 4. కట్టింగ్ అండ్ టైలరింగ్ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్షలకు తెలుగులో 4నెలల శిక్షణ. 8th Pass, S. S. C, S.S.L.C., P U.C, Inter, B.A., B.Sc, B.Com స్కూల్ లేక కాలేజులు అందిన విద్యార్థినీ, విద్యార్థులనందరినీ భర్తీ చేయబడుతున్నవి. హాస్టలు సౌకర్యం. వసతులతో నిమిత్తంలేదు. ఈ కోర్సులకు స్కాలర్షిప్పులు వచ్చేవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటులోను, హైస్కూలనందును సంతాంబుతి పనులలోను, క్రాస్ట్ టీచర్స్, ఫీల్డ్‌వర్కర్సు, డ్రాయింగ్ టీచర్సుగను, కుట్టుపనిఉపాధ్యాయులుగను, టైపిస్టులుగను పనిచేసే వారికు రు. 440 నుండి 650వరకు జీతం పొందవచ్చును. ఉద్యోగులుగ్యారంటీగా పొందవచ్చును. శ్రీకాకుళం, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, ఆదోని, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, వరంగల్, కడప, అనంతపూర్ చిత్తూరు, మహబూబ్‌నగర్ కరీంనగర్ మొదలైన సెంటర్లలో పరీక్షలకు మాత్రమే హాజరు కావచ్చును.

పూర్తి వివరములకు అప్లికేషనులకు రు. 2—00 ఏం. ఒ. చేసి పొందవచ్చును.

Principal, S.R.T. INSTITUTE
RAZOLE (E.G.Dt) A.P.

ఆంధ్ర సచిత్రవారపత్రిక చదవండి!

పాపులర్ ఘామార్తు

మాబ్రాంచీలలో జరుగుతున్న ఉచిత బహుమతి లాటరీ కూపన్లు కూడ పొందండి/ మొత్తం 500 బహుమతులు కలవు/

జ్యోతిష్యము

ప్రేమకుమారి స్కాంటిక్ రీడింగ్ హస్తము, జాతకము, ముఖ లక్షణములు చూచిలభ్యష్టమునుచెప్పుదురు 10.11.78 వరకు బృందావన్ లాడ్జి, బీపెంటు రోడ్డు విజయవాడలోను, 11, 12, 13 తేదీలలో గోకుల హోటల్, విజ్యూర్, 14 నుండి 16వరకు విజయవాడ తపోవన హైస్కూలాదు వర్కింగ్ లాడ్జిలో తెలియగలరు

ఈ దిగువ కేంద్రాలలో 11—11—78వ తేదీనుండి విడుదల!

గుంటూరు .... సరస్వతి పిక్చర్ ప్యాలెస్
ఒంగోలు .... శ్రీనివాస(డీలక్స్)థియేటర్
తణుకు .... పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సోమశిల ప్రాజెక్టు సర్కిల్, నెల్లూరు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, KPD

ఈ ఆఫీసుచే నెం. 1429 ఎం. తేది 4—9—78న విడుదల చేసిన

టెండరు నోటీసు నెం. 9/78-79 తేది 4-9-78 సవరణ

పై తెలిపిన టెండరు నోటీసుకు ఈ దిగువ సవరణ జారీ చేయబడుచున్నది.

క్ర.నెం.	పని పేరు	టెండరు నోటీసులోని అంశం వివరణ	ప్రకటించిన తేది	సవరించినది
1.	డాము పైటునుండి 1091 ఖ్వారి వరకుని. టి. రోడ్ పార్మేషను.	[1] [ఎ] టెండర్లు స్వీకరించు తేది	25-10-78	13-12-78
		[బి] టెండరు షెడ్యూలు జారీచేయు కాలము	18-10-78	6-12-78
			&10-10-78	&7-12-78
		[సి] దరఖాస్తులు స్వీకరించలఆఖరి	16-10-78	2-12-78
		[డి] పని పూర్తి చేయువందిరోజులు	4 నెలలు	3 నెలలు
2.	ఆత్మకూరు—సోమశిల రోడ్ కి. మీ. 6.60 నుండి 6.87 వద్ద బొగ్గేరు పైన కాజ వే నిర్మాణము.	[1] [ఎ] టెండర్లు స్వీకరించు తేది	25-10-78	22-11-78
		[బి] టెండరు షెడ్యూళ్ళు జారీ చేయు కాలము	18-10-78	16-11-78
			&10-10-78	& 17-11-78
		[సి] దరఖాస్తులు స్వీకరించఆఖరి	16-10-78	13-11-78
		[డి] కాంట్రాక్టు విలువలో [illegible] వంతున తెప్పించి టెండరుతో పాటు [illegible]	రు. 5-00	రు. 9000
		[ఇ] అగ్రిమెంటు సమయంలో కాంట్రాక్టు విలువలో 10% చెలాన్ లేక డి.డి. [illegible] గ్యారంటీ ద్వారా [illegible]	రు. 5-00	రు. 6000
		[ఎఫ్] పూర్తి చేయవలసిన కాలము	6 నెలలు	3 నెలలు

షరతులు, నిబంధనలు:

[1] ఇటువంటి పనులను రు. 5/ లక్షల విలువకు తగ్గని [illegible] పనులకు మాత్రమే టెండర్ పెట్టవలెను. వీరు టెండరు షెడ్యూళ్లకోసం పంపే దరఖాస్తులకు ఈ రుసుము [illegible]

ఇతర షరతులు, నిబంధనలలో మార్పులేదు.

(సం.) ఎస్. చెంద్‌రాజు,
సూపరింటెండింగ్ ఇంజనీర్
[illegible] సర్కిల్, నెల్లూరు.

దక్షిణాది ప్రజలకు ప్రజాస్వామిక ప్రత్యామ్నాయం: జోషి వ్యాఖ్య

పూనె, నవంబరు 8:

శ్రీమతి గాంధి విజయం ముందుగా వూహించినది ఎంత మాత్రం కాదు పైగా ఈ విజయంతో దక్షిణాదిన ప్రజాస్వామిక ప్రత్యామ్నాయం సృష్టికి జనతా పార్టీ దోహదం చేసింది. ఈశక్తిని పెంపొందించాల్సి వుంది.

మహారాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి, శ్రీమతి గాంధి విజయంపై ఆవిధంగా వ్యాఖ్యానించారు. ఆమెపార్టీ అధికారంలో వున్న ప్రాంతంలో ఆమె విజయం తమకు ఆశ్చర్యం కలిగించలేదని, ఇరువురి మధ్య వోట్ల తేడా చాలా ఎక్కువగా ఉండడమే ఆశ్చర్య కరమంటున విషయమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు తగిన పరిగణన ఇంకా లభించడం లేదన్న పలువురి అభిప్రాయం సరయినదేనని, ఈ ఫలితం ఒకజాపు చేస్తోందన్నారు అసలు మనదేశం ప్రజాస్వామ్యానికి తగినది కాదని, విద్యావంతులు కూడా భావించడం బాధాకరమయిన విషయంగా పేర్కొన్నారు. శ్రీ జార్జి ఫెర్నాండెస్ శ్రీ ఎస్. డి. పాటిల్, ఇతర జనతా నాయకులు, కార్యకర్తలు, దక్షిణాదిన జనతా పార్టీకి సుస్థిరమయిన పునాదివి నిర్మించారని అభినందించారు.

శ్రీ పి. రామచంద్రరాజు

శ్రీ ఏ. సీతారాం రెడ్డి

శ్రీ పి. ఏ. చౌదరి

శ్రీ జి. రామానుజులు నాయుడు

ఆంధ్ర హైకోర్టు కొత్త జడ్జీలు

హైదరాబాదు, నవంబరు 8: ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు ఎదుగురు కొత్త జడ్జీలు నియమింపబడ్డారు. వీరు శ్రీయుతులు తడికమళ్ళ నరసింగ, పి. ఏ. చౌదరి, ఎ. పి. రామచంద్రరాజు, గోన్నె రామాంజులు నాయుడు, ఏ. సీతారాంరెడ్డి.

ప్రజల విజయం: అరసు వ్యాఖ్య

శ్రీమతి గాంధి విజయం ప్రజల విజయం మని కర్ణాటకం ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు వ్యాఖ్యానించారు.

శ్రీమతి గాంధి గెలువబోతున్నట్లు వార్తలు వచ్చిన మీదట ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు.

ఆరోగ్య కార్యక్రమాలకు రు. 1319 కోట్లు

మద్రాసు, నవంబరు 8

ఆరవ ప్రణాళిక కాలంలో ఆరోగ్య కార్యక్రమాలకు రు. 1319 కోట్లు పెట్టబడే వ్యయాన్ని సిఫార్సు చేసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ జగదంబి ప్రసాద్ యాదవ్ తమ శాఖ తాలూకు పార్లమెంటు సంప్రదింపుల సంఘ సమావేశంలో విన్న వెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యాన్ని పెంపొందించే దర్యాలు తీసుకోవడం, రోగ నిరోధక దర్యాలు తీసుకోవడం, తగిన చికిత్సా సౌకర్యాలు కల్పించడం, వైద్య, ఆరోగ్య, సేవలను ఉధృతంగా విస్తరించి జేయడానికి ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

10—15 రోజులలో మెదడు వాపు వ్యాధి అదుపులో లేపడం జరుగుతుందని శ్రీ యాదవ్ విలేఖరులకు చెప్పారు.

ఇది యిలా వుండగా యు. పి. లో గత 24 గంటలలో వ్యాధినోకి మరో 25 మంది చనిపోయారు. ఈ వ్యాధి వంగఇంత వరకు మొత్తమ 673 మంది చనిపోయారు.

సత్యనారాయణరాజ హర్షం

హైదరాబాదు, నవంబర్ 8:

కాంగ్రెస్ (ఐ) నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధి చిక్‌మగ్‌ళూరు నియోజక వర్గం నుండి లోక్‌సభకు సాధించిన విజయం, జనతాపార్టి నాయకుల అసత్యప్రచారంపై విజయమని. శాసన మండలి సభ్యుడు శ్రీ కంటమ సత్యనారాయణ రాజ నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జనతా పార్టి అసమర్థతను దేశ ప్రజలు, ముఖ్యంగా చిక్‌మగ్‌ళూరు ప్రజలు గ్రహించి శ్రీమతి ఇందిరా గాంధి ప్రతిభావంత నాయకత్వంపట్ల తమ ప్రగాఢ విశ్వాసాన్ని ఈ ఎన్నికల ద్వారా రుజువు చేశారని శ్రీ సత్యనారాయణ రాజ తమ హరం వెలిబుచ్చారు.

చిక్‌మగళూరులో శ్రీమతి ఇందిరా గాంధి అఖండవిజయం సాధించినందుకు హర్షం వెలిబుచ్చారూ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

రైతుకూలీ రాజ్యం: ముఖ్యమంత్రి ఆకాంక్ష

నిడుబ్రోలు, నవంబరు 7:

రైతు—కూలీ—ప్రజారాజ్యం నిర్మాణం కావాలని తాను ఆంకాక్షిస్తున్నట్టు ముఖ్య మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రకటించారు.

ఆయన ప్రకాశంజిల్లా పిరాల తాలూకాలోని ఇదుపలపాడులో ఒక గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపిన పిమ్మట మాట్లాడుతూ తమ ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి అవసరమైన విధుల పేకరణకు గ్రామ పంచాయతీలకు అధికారాలు ఇవ్వడం అవసరమని అన్నారు.

హరిజనులు, దళిత వర్గాలు, బలహీన వర్గాలు, సన్నకారు రైతులు, మధ్య తరహా రైతుల శ్రేయస్సుకు మహాత్మాగాంధి, ప్రాధాన్యత రంగా ఏ యే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆ చర్యలను తమ ప్రభుత్వం తీసుకోవాలనుకుంటున్నదని చెప్పారు. వారి ఆదర్శాలను మరిచిపోరాదని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.

ఈ గ్రంథాలయం రు. 70,000ఖర్చుతో నిర్మింపబడింది. దీనికి ప్రాపైనరు ఎస్. జి. రంగా భార్య స్వర్గీయ భారతీదేవి రంగా పేరు పెట్టారు.

శాసనసభ సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి పాడి పశువుల కొనుగోలుకు ఏభై మందికి లక్ష రూపాయలను పంచిపెట్టారు. పిండికేటు ఈ ఋణ పథకం చేసింది.

రాజస్థాన్ అసెంబ్లీలో ఇందిర విజయం ప్రతిధ్వని

న్యూఢిల్లీ, నవంబరు 8:

రాజస్థాన్ శాసనసభ ప్రారంభం కాగానే ఇందిరా కాంగ్రెస్ సభ్యులు శ్రీమతి గాంధి అనుకూల నినాదాలు చేశారు. స్పీకర్ తమ సీటులో కూర్చోగానే ఇద్దరు కాంగ్రెస్ (ఐ) సభ్యులు నిలబడి "ఇందిరా గాంధి జిందాబాద్ అని నినాదాలు చేశారు. కొందరు జనతా సభ్యులు "ఇందిరా గాంధి ముర్దాబాద్ అని ప్రతి నినాదాలు చేశారు

చిక్‌మగళూరు ఎన్నిక: జయపాల్ రెడ్డి వ్యాఖ్య

హైదరాబాదు, నవంబరు 8:

దక్షిణాదిలో కూడా జనతా పట్టుపెరిగి శక్తిగా కొనసాగుతున్నదనే విషయాన్ని చిక్‌మగళూరు ఉపఎన్నిక యుద్ధాలాపంగా రుజువు చేసిందని రాష్ట్ర శాసనసభలోని జనతా ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి విజయంలోని రహస్యం విమిటంటే ఆమె కాంగ్రెస్ (ఐ) పాలిస్తున్న దక్షిణాది రాష్ట్రంలోని ఒక గ్రామీణ నియోజకవర్గాన్ని జాగ్రత్తగా ఆలోచించి ఎంచుకున్నారని ఆయన తెల్పారు. నిజానికి ఈ ఎన్నిక శ్రీ వీరేంద్రపాటిల్ వ్యక్తిత్వానికి ఘనత చేకూరుస్తున్నదని ఆయన శ్రీమతి గాంధి ఎంచుకున్న నియోజకవర్గంలో ధైర్యంగా ఆమెను ఎదుర్కొన్నారని, అందువల్ల తేలికగా లభించవలసిన విజయం తీవ్రమైన పోటీగా మారిందని తెల్పారు.

భద్రాచలంలో జనతా కార్యకర్తల ప్రదర్శనలు

● భద్రాచలం, నవంబరు 8:

భద్రాచలం డివిజన్ జనతాపార్టీ కార్యవర్గ శాసనసభ్యులు శ్రీ చేకూరి కాళయ్య వాయకత్వంలో సుమారు 80 మంది కార్యకర్తలు స్థానిక సబ్‌కలెక్టరు కార్యాలయం ముందు ప్రదర్శనలుజరిపి శ్రీ కరెళ్ళ సుందరరావు మెమోరాండం-సమర్పించారు.

3 పేజీలు గల ఈ మెమోరాండంలో పిజన్సీ రైతులు, రైతుకూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి పేర్కొన్నారు.

భద్రాచలంలో డిగ్రీ కళాశాల స్థాపించాలని ఈ విజ్ఞప్తిలో ఉంది.

జిల్లాలోని దర్నాలు, విద్యార్థుల అల్లరుల కారణంగా ముందుజాగ్రత్త చర్యగా ఆంధ్రప్రదేశ్ 5 బెటాలియన్ స్పెషల్ పోలీసులను ఆయుత్త పరచినట్లుగా డి. సై. ఎస్. పి. శ్రీ యం. రామచంద్రారెడ్డి ఈ విలేఖరికి తెలియ జేశారు.

ఏ. పి. ఎస్. పి. పోలీసు పుర పీడులకవాతు చేశారు.

కాని దర్నా ప్రశాంతంగా ముగిసింది.

(స్వ. వి.)

రామ్ లూధియానా సందర్శన రద్దు

చండిగఢ్, నవంబర్ 8.

రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్ రాం ఇవాళ తమ లూధియానా సందర్శనను రద్దు చేసుకున్నారు.

అకాలీదల్ కార్యవర్గం సిక్కుల విషయములో కేంద్ర ప్రభుత్వవ్యతిరేక వైఖరికి చిరసనగా కేంద్రమంత్రివర్గములో తమ పార్టీ ప్రతినిధులయిన శ్రీ బర్నాలా, శ్రీ థన్ సింగ్‌లను మంత్రి వర్గంనుంచి ఉపసంహరించాలని నిర్ణయించడముతో శ్రీ రాం తమ లూధియానా కార్యక్రమంరద్దు చేసుకున్నారు.

బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త వర్గీకరణ

కలకత్తా, నవంబరు 8: ప్రభుత్వ ఉద్యోగులను గెజిటెడ్, నాన్‌గెజిటెడ్‌గా, ఒకటవ, రెండవ, మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగులుగా వర్గీకరించే పద్ధతిని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రద్దు చేసింది. మారిన సామాజిక పరిస్థితులకు పాత పద్ధతి అనుగుణంగా లేదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

ఇకముందు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరినీ, వారి వారి వేతనం బట్టి ఏ. బి, సి, డి గ్రూపులుగా వర్గీకరిస్తారు. నెలకు రు. 825 పైన జీతం తీసుకునేవారిని 'ఏ' గ్రూపుగా, రు. 230 లోపు జీతం వచ్చేవారిని 'డి' గ్రూపుగా భావిస్తారు.

అయితే ఈ కొత్త వర్గీకరణవల్ల ఆయా ఉద్యోగులకు పూర్వ వర్గీకరణలో ఉన్న బాధ్యతలు, కొలువులలో మార్పు ఉండదు.

కేంద్రంలో అధికార పైవసానికి తొలి మెట్టు: కాం. (ఐ) ఆశాభావం

చిక్కమగళూరు, నవంబరు 8:

19 నెలల ఎమర్జన్సీ రాజ్యం తర్వాత 1977 మార్చి లోక్ సభ ఎన్నికలలో ప్రధాని పదవిని కోల్పోయిన శ్రీమతి ఇందిరా గాంధి తిరిగి ఆ పదవిని చేపట్టేందుకు చిక్కమగళూరు విజయం మొదటి మెట్టుగా, కాంగ్రెస్ (ఐ) వర్గాలు భావిస్తున్నాయి.

అయితే శ్రీమతి గాంధి విజయం జనతా పార్టీపై గాని, దేశరాజకీయాలపై గాని ఎట్టి ప్రభావం చూప బోదని ప్రధాని శ్రీ మురార్జీ అగర్తాలలో చేసిన వ్యాఖ్యలో జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకీభవిస్తున్నారు.

జనతాపార్టీ ఏకీభవమయే మాచనలేమీ వెకనిపించవని, శ్రీమతి గాంధి న్యాయస్థానాలకు దర్యాప్తు సంఘం ముందు ఇంకా అనేక అరోపణలను ఎదుర్కొన వలసి ఉన్నదని పైగా 1982 సంవత్సరము మార్చి వరకు లోక్ సభ ఎన్నికలకు వ్యవధి ఉన్నదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

నవంబరు 19వ తేదీన 62వ నంవత్సర ములో అడుగు పెట్టుతున్న శ్రీమతి గాంధి లోక్ సభలో తమ పక్షానికి శ్రీట్రస్టీషిప్ స్థానంలో నాయకత్వ బాధ్యత స్వీకరించేదీ, లేనిదీ ఇప్పుడు నిర్ణయించుకోవలసి వుంటుంది. శ్రీమతి గాంధి ప్రస్తుతం పార్లమెంటరీ పార్టీకి అధ్యక్షులుగా ఉన్నారు.

ఆమె ఏనిర్ణయం చేసినా, ప్రస్తుతం విల్లింగ్‌టన్ క్రెసెంట్ రోడ్డులోని నివాసాన్ని ఖాళీ చేయవలసిన అవసరం వుండకపోవచ్చు. ప్రస్తుత నివాసం ఆవరణలో అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను తొలగించాలని, లేదా మార్కెట్ ప్రకారం నెలకు పది వేల రూపాయల కిరాయి చెల్లించాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది.

ప్రతి పక్షనాయకత్వ పెద్ద పని అనీ, ఇందుకు తమకు వ్యవధి లేకపోవచ్చనీ, ఏమైనా పార్టీ సహచరులతో సంప్రదించి నిర్ణయానికి వస్తామని శ్రీమతి గాంధి పోలింగ్ ముందు విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు. చిక్కమగళూరు ఎన్నిక ఫలితం కొద్దిరోజుల్లో తమ లండన్ పర్యటన జయప్రదం అవడానికి కూడా తోడ్పడుతుంది.

కాంగ్రెస్ నాయకత్వాన్ని కైవసం చేసుకోవడంలో విఫలమైన తర్వాత నూతన సంవత్సరాదినాడు ఆమె కొత్తపార్టీ స్థాపించారు. అజంగర్ లోక్‌సభ ఎన్నికలో ఆమెపార్టీ అభ్యర్థి గెలుపు పలువురు కాంగ్రెస్ ఎం.పి.లు ఆమె పార్టీలోకి చేరడానికి దారితీసింది. ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ తృతీయస్థానం చేరుకని కాంగ్రెస్ (ఐ) ప్రతిపక్ష పార్టీగా అవతరించింది.

బంగారందాచివేత: ఆర్థికమంత్రిచే ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 8:

ఇటీవల బంగారాన్ని వేలం వేయడం ఆపి వేసిన తర్వాత ఇదివరలో అమ్మబడిన బంగారాన్ని కొందరు దాచి వేశారన్నఆరోపణను ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ ఖండించారు.

ఆయన తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటు సలహా సంప్రతింపుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రభుత్వం లోగడ కొద్ది మొత్తాలలో బంగారాన్ని వేలం వేయడానికి తీసుకున్న నిర్ణయం యొక్క పూర్వాపరాలను వివరించారు. ఇది బంగారం దొంగ రవాణా అరికట్టడానికి ఉద్దేశించ బడింది కానీదేశములో బంగారం ధరలను తగ్గించడానికి ఉద్దేశించ బడ లేదనీ ఆయన చెప్పినట్టు తెలుస్తున్నది.

అక్టోబరులో బంగారం ధర విపరీతంగా పెరగడానికి కారణం నట్టా వ్యాపారం వల్లనేనని చెప్పారు. అటుపిమ్మట బంగారం ధరలు తగ్గాయని తెల్పారు. బంగారం అంత రాష్ట్రీయధర, దేశంలోని బంగారం ధర మధ్య తేడా నంబై శాతం ఉండేదని, అది 35 శాతానికి తగ్గించ బడిందని ఆయన తెలియ జేశారు.

సమావేశంలో ముఖ్యంగా బంగారం విధానం, ప్రభుత్వ రంగ సంస్థలు విస్తృతం బడుతున్న తీరు గురించి చర్చించ బడింది.

జయవర్ధనే తిరుమల దర్శనం

తిరుపతి, నవంబరు 8:

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే ఈ రోజు ఉదయం ఐ. ఏ. ఎస్. ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో దేవాదాయశాఖ మంత్రి శ్రీ వెంకటనారాయణ తదితరులు ఆయనకు పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు. శ్రీ జయవర్ధనేకు స్వాగతం చెప్పిన వారిలో శ్రీమతి సంతోష్మమ్మ, (ఎం.ఎల్.సి.) శ్రీ ఈశ్వరరెడ్డి (ఎం. ఎల్.ఎ.) జిల్లాకలెక్టరు, శ్రీరామకృష్ణయ్య పోలీసు అధికారులు, అనధికారులు కూడా ఉన్నారు.

తర్వాత శ్రీ జయవర్ధనే కారులో తిరుమలకు వెళ్ళారు. త్రోవ ఆంటా ప్రజలు రోడ్డు కిరువైపులా బారులు తీర్చి నిలబడ్డారు. శ్రీ జయవర్ధనేను చూసి వారు జయ జయ ధ్వనాలు చేశారు.

తిరుపతిలో నిన్నటి వరకు నడితెరిపి లేకుండా వర్షం కురిసింది. అధ్యక్షులవారు ఈ రోజు ఒక్క చినుకు కూడా పడలేదు. శ్రీ జయవర్ధనే వెంట ఆయన సతి తిరుపతికి రావలసి ఉన్నప్పటికీ ఆమె రాలేదు. ఆయన కుమారుడు, కోడలు శ్రీలంకలోని భారత హైకమిషనరు ఇతర అధికారులు వచ్చారు.

శ్రీలంక అధ్యక్షుడు, ఆయన బృందం తిరుమలకు రాగానే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, దేవాదాయశాఖ జాయింటు కమిషనరు శ్రీ ఆనందరావు ముదలియారు వారికి స్వాగతం చెప్పారు. శ్రీ జయవర్ధనే, ఆయన బృందం ఈరోజు మధ్యాహ్నం వెంకటేశ్వర స్వామిని దర్శించారు. ఆయనకు ఆలయమర్యాదలతో స్వాగతం చెప్పబడింది. పోష్కార్ శ్రీ మునుస్వామి నాయుడు ఆయనకు స్వాగతం చెప్పారు.

(స్వ. వి.)

ఇందిర విజయంపై వ్యాఖ్యలు, విమర్శలు

భువనేశ్వర్, నవంబర్ 8:

చిక్‌మగళూరు ఉప ఎన్నికలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి ఇందిరా గాంధి సాధించిన విజయంపై వ్యాఖ్యానించడానికి ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నీలమణి రవుత్‌రాయ్ నిరాకరించారు.

కాంగ్రెస్ (ఐ) నాయకులు, ఒరిస్సా మాజీ మంత్రులు శ్రీ బ్రజమోహన్ మహంతి, శ్రీ లక్ష్మణ్ మాలిక్ సమిష్టి ప్రకటనచేస్తూ శ్రీమతి గాంధి విజయం భారత్‌లోని దళిత వర్గాలకు లభించిన విజయంగా అభివర్ణించారు.

ఈ ఉప ఎన్నికలో వోడిపోవడంతో జనతా పార్టీ అధికారంలో ఉండే నైతిక హక్కును కోల్పోయిందని వారు తెల్పారు. జనతాపార్టీ పట్ల ప్రజలలో అసంతృప్తి పీర్పడినట్లు ఈ ఉపఎన్నికలో స్పష్టంగా బుజువైందని చెప్పారు.

ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ బినాయక్‌ఆచార్య అనుకున్నదే జరిగింది" అన్నారు.

ఇంఫాల్‌లో మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ యుంగ్మాసో షైజా శ్రీమతి ఇందిరాగాంధి ఉపఎన్నికలో గెలిచినందుకు ఆమెను అభినందించారు.

మణిపూర్ జనతాపార్టి అధ్యక్షుడు శ్రీ హెచ్. నీలమణిసింగ్ పి. టి. ఐ. తో మాట్లాడుతూ శ్రీమతి గాంధి తిరిగి పార్లమెంటులో ప్రవేశించడం వల్ల జనతాపార్టీపైన, జనతా ప్రభుత్వంపైన ఎటువంటి ప్రభావం ఉండదన్నారు.

నేనే విషయాన్ని చాలా తేలికగా తీసుకుంటున్నాను" అన్నారాయన.

నిరూపించిందని చెప్పారు.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఈ ఉపఎన్నిక ప్రజాస్వామ్యం నిరంకుశత్వం మధ్య, పోరాటం అన్నారని శ్రీమతి గాంధి ,అసలైన ప్రజాస్వామ్యవాది' అని ప్రజలు గుర్తించినట్టు శ్రీ ఫెర్నాండెజ్ ఇప్పుడు తెలుసుకోవాలని ఆయన తెల్పారు.

ప్రజల తీర్పు ఫలితంగా శ్రీ ఫెర్నాండెజ రాజీనామా ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్‌వాదులు శ్రీమతి గాంధియే ప్రజల అసలైన నాయకురాలని గుర్తించి ఆమె పక్షాన చేరాలని విజ్ఞప్తి చేశారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్, ఏ. ఐ. ఏ. డి. ఎం. కె. కార్యకర్తలకు ఆయన తన కృతజ్ఞతలు తెలియజేశారు.

తమిళనాడు ఆర్థిక మంత్రి శ్రీ కె. మనోహరన్, ఏ. ఐ. ఎ. డి. ఎం. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆర్. నెడంజెలియన్ శ్రీమతి గాంధి విజయపట్ల హర్షాన్ని ప్రకటించారు.

శ్రీమతి గాంధి గెలుపు దేశంలోని మొత్తం రాజకీయ పరిస్థితిపై ఎట్టి ప్రభావాన్ని చూపించదని, కేంద్రంలోని జనతా ప్రభుత్వం 1982 దాకా పూర్తి టరమ్ కొనసాగుతుందని కలకత్తాలో జనతా నాయకుడు శ్రీ ప్రవుల్ల చంద్రసేన్, ఎం. పి. వ్యాఖ్యానించారు.

'త్వరలో తృతీయ శక్తి ఆవిర్భావం'

కొచ్చిన్, నవంబరు 8:

నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని సాధించేందుకు దేశంలో తృతీయ రాజకీయ శక్తి త్వరలో ఆవిర్భవించడం అవసరమని కేరళ మాజీముఖ్యమంత్రి కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ ఏ. కె. ఆంటోనీ అన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిక్కమగళూరులో శ్రీమతిగాంధి విజయం ఆమెకు మరింత బలాన్ని యిస్తుందని అది కారానికి తిరిగి వచ్చేందుకు ఆమె పోరాటం చేస్తున్న కృషికి కూడా మరింత బలాన్ని యిస్తుందని ఆయన అన్నారు.

'ఫెర్నాండెజ్ రాజీనామాఇవ్వాలి

తమిళనాడు కాంగ్రెస్ (ఐ) సంఘాధ్యక్షుడు శ్రీ జి. కరుప్పయ్య మూపనార్ మద్రాసులో శ్రీమతి గాంధి విజయంపై వ్యాఖ్యానించారు. ప్రజలు పూర్తిగా శ్రీమతి గాంధి పక్షాన ఉన్నట్లు ఈ ఉపఎన్నికస్పష్టంగా నిరూపించిందని అన్నారు.

బాయిలర్ పేలి ముగ్గురి మృతి

కలకత్తా, నవంబరు 8:

ఇక్కడి ఒక ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి ముగ్గురు మరణించారు. కనీసం 11 మంది గాయపడ్డారు. వీరిలో నికమందుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం ఉత్తర కలకత్తాలో జరిగింది.

షె. కులాల సంక్షేమ సంఘాధ్యక్షులు శ్రీ సి. నారాయణ

హైదరాబాదు, నవంబరు 8:

శాసనసభ్యుడు శ్రీ సి. నారాయణ,షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమం, పారహక్కుల రక్షణ చట్టం అమలు రాష్ట్ర స్థాయి సంఘాధ్యక్షులుగా నియమితులయ్యారు.

శ్రీ సి. నారాయణ పేద హరిజన కుటుంబం నుంచి వచ్చారు. 1938 లో కైరతాబాద్‌లో జన్మించారు. బాల్యం నుండి ప్రజాసేవాభిలాష.

ఇందిర మద్దతుదార్ల విజయోత్సవం

చిక్‌మగళూరు, నవంబరు 8:

శ్రీమతి ఇందిరాగాంధి చిక్‌మగళూరు ఉప ఎన్నికలో 75,000 కు పైగా వోట్ల మెజారిటీతో ఎన్నికవడం తథ్యం అన్న వార్త వూర్లో తెలియగానే శ్రీమతి గాంధి అభిమానులు డి. ఎ. సి. జి. పారిటెక్నిక్ ఎదుట బాణాసంచా కాల్చి విజయోత్సవం జరుపుకున్నారు.

అయితే "ఇహ ఆమె నన్ను చంపుతుంది" అని ఏమన్నా 20 సంవత్సరాల వయసుకల కృష్ణగౌడ అనే యువకుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అంతకుముందు అతడు ఎమర్జన్సీలో పోలీసులు తన కాళ్ళమీద ఏసిడ్ పోయగా కాలిన మచ్చలను విలేఖరులకుచూపించాడు.

చిక్‌మగళూరు ఎన్నిక ఫలితం శ్రీమతి ఇందిర విజయం అనడం కన్నా జనతాపార్టీ ప్రభుత్వాల వైఫల్యం అంటే బాగుంటుందని శ్రీ కుమారి అనంతన్ మద్రాసులో ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఇందిర నియంతృత్వ రాజకీయాల విజయంగా భావించరాదన్నారు.

చిక్కమగళూరు శ్రీ దేవరాజ అరసు వలుకు బడిన నియోజకవర్గం అని తెలిపారు. ఆయన ఆ పార్టీ ఏ పార్టీ అని అడిగితే నైతా బయపడతారో, ఆ పార్టీ అని అన్నారు. 1977 లో లాగా దేశంలో ప్రజాస్వామ్య శక్తుల మద్దతును సమీకరించడమో చేసి ఉండాల్సిందని ఆయన భావించారు.

అయితే ప్రజాస్వామ్య భవిష్యత్తుగురించిన భయం అనవసరమని శ్రీమతి గాంధి విజయంపట్ల ఎదురైన సవాళ్లను అవకాశంగా తీసుకుని మరింత బాధ్యతాయుతమైన, శక్తివంతమైన నాయకత్వం మనకు లభించగలదని ఆశించవచ్చు నన్నారాయన.

చిక్కమగళూరు వోటర్లిచ్చిన "తీర్పు" దుష్ట్యా లోక్‌సభను రద్దు చేయవలసిందిగా రాష్ట్రపతికి ఇందిరా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ కల్పనాథరాయ్ విజ్ఞప్తి చేశారు. "నెహ్రూ కుటుంబంపై" ఆరోపించబడ్డ నేరాల విచారణకు ఏర్పాటైన అన్ని కమిషన్లకు వ్యతిరేకమైన ప్రజల తీర్పుగా శ్రీమతి గాంధి విజయాన్ని భావించాలన్నారు.

దేశాన్ని పాలించే నైతిక హక్కును జనతా ప్రభుత్వం కోల్పోయిందని ఆయన ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఆ పార్టీ దేశాన్ని సమైక్యంగా, బలంగా ఉంచజాలదని, జనతా పాలనలో దేశ స్వాతంత్ర్యమే ప్రమాదంలో పడుతోందని ఆయన అన్నారు. అంతర్జాతీయ ప్రతిష్ఠ శక్తులకు, నవ వలస వాదానికి జనతా ప్రభుత్వం లొంగిపోయిందని, స్వాతంత్ర్య సంగ్రామం ఏ స్ఫూర్తికోసం జరిగిందో వాటికే తిలోదకా లిస్తోందని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి విజయం జనతా దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పేనని ఇం. కాం. ప్రధాన కార్యదర్శి శ్రీ బూటా సింగ్ వ్యాఖ్యానించారు. జార్జి ఫెర్నాండెజ సాగించిన ఎన్నికల ప్రచారాన్ని ప్రజలు "శిక్ష పానం" క్రింద జమకట్టారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి గాంధికి ప్రజలను మంత్రముగ్ధులను చేయగలశక్తి, శ్రీ దేవరాజ అరసు కున్న అధికార బలం డబ్బు బలం మాజీ ప్రధానికి ఎక్కువ వోట్లు సంపాదించిపెట్టాయని కర్నాటక శాసనసభ జనతా పక్షం నాయకుడు శ్రీ ఎస్. ఆర్. బొమ్మెఅన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు జనతా ప్రభుత్వం సాధించిన విజయాలను తెలియ చెప్పడంలో పార్టీ విఫలమైందని, అదే పార్టీ అభ్యర్థి వోటమికి ప్రధాన కారణమని ఆయన అన్నారు.

చిక్‌మగళూరు ఉప ఎన్నికలో శ్రీమతి గాంధి విజయంతో ప్రజాస్వామ్యంపైనియంతృత్వ శక్తుల దాడి అధికం కాగలదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు వ్యాఖ్యానించారు వెనుకబడి ఉన్న నియోజకవర్గం ఇచ్చిన తీర్పే అయినా, దాన్ని తేలికగా తోసివేయరాదని ఆయన హెచ్చరించారు

ప్రజాస్వామ్యంపట్ల అభిమానం కలవారంతా గట్టిగా నడుంకట్టి ప్రజలలోకి వెళ్లి పాలిని మేల్కొల్పాలని, శ్రీమతి గాంధి మోసగత్తె అని వారు గ్రహించేట్లు, నియంతృత్వ శక్తులను గుర్తించి వారి ప్రగతిని అరికట్టగలిగేట్లు చేయాలని శ్రీ బాసుఅన్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— మన వూరి పాండవులు— శాంతి,రాం,అలంకార్ శ్రీరామరక్ష— వెంకటేశ్, మీరా, అజంతా, శ్రీదేవి. సాహసవంతుడు— నర్తకి. శివరంజని — సంగం. పదహారేళ్ళ వయసు— సుదర్శన్ 35, సెలెక్ట్. మరోచరిత్ర— దీపక్. అంగడి బొమ్మ— శ్రీనివాస 35, పారడైజ్. సింహబలుడు— విజయలక్ష్మి, శారద. మల్లెపూవు — అమర్. లవకుశ— రీగల్. జగన్మోహిని— సాగర్, శీష్‌మహల్. కటకటాలా రుద్రయ్య— కమల్, అంజలి. పొట్టేలు పున్నమ్మ—అప్సర. రాధాకృష్ణ— బసంత్. శ్రీ తిరుపతిక్షేత్రమహత్మ్యం— బాలాజి, రాజేశ్వర్. కుమార్‌రాజా— సుదర్శన్ 70, చిత్రాణి. రామచిలుక— సత్య. లోమ్మరిల్లు— జగత్.

హిందీ:— లజాద్— విక్రాంతి, నటరాజ, శాన్, స్కైలైన్, మదా, అల్కా, శోభన, సుభాష్. గంగాసాగర్— రాయల్, ప్రశాంత్, ప్రకాష్. అంజానేమే— మనోహర్, నవ్‌రంగ్. పూల్ ఖిలేహై గుల్షన్ గుల్షన్— దిల్‌షాద్. అప్నాఖాన్— అశోక్. సిల్సిలా— ఏ—హిందీ—లత,ఆశా, కల్పన, మిసర్వా. లీడర్—క్రిష్ణ. హమ్ కిసీ కమ్‌నహీ— రహత్ మహల్. చలియా— పాలెస్. డాన్— తారక రామా,బ్రహ్మచారి— శ్రీరాం. నై తుఝ్‌సేరే లగ్‌నా— రామకృష్ణ 35. త్రిశూల్— రామకృష్ణ 70.పతి పత్నీ అవుర్ వో—జమ్బుద్.

ఇంగ

గంటల పంచాంగం

1978 నవంబరు 9 గురువారం
శ్రీ శార్వరి నామ సం. కార్తిక శుద్ధ నవమి ఉ. 6—59, విష్టి తదియ తె. 5—22, అభిజిత్ం తె. 11—00 వర్జ్యం ఉ. 6—53 ల 8—25 ల
1978 నవంబరు 10 శుక్రవారం అర్ధ ఏకాదశి తె. 4—0, శూ. శా. రా.10—14, క్షి వర్జ్యం 6—45ల.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకులు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియమగు తన నరకంబగునపుడు దా
కొరులకు నది సేయకునికి
నరయంగా నరవరమగు ధర్మపథమిదియె సుమీ!
(సుభాషితము)

శ్రీకరాయుక్త సం. కార్తిక శుద్ధ నవమి
గురువారం

శ్రీమతి గాంధి గెలుపు

చిక్కమగళూరు నుంచి శ్రీమతి గాంధి లోక్‌సభకు ఎన్నిక కావటం ఎదురుచూడని విషయం కాదు.

శ్రీమతి గాంధీ, ఆమెపార్టీ 1977 ఎన్నికలలో తమ స్వంత రాష్ట్రంలోనే బాగా ఓడిపోయారు కాని ఆంధ్రప్రదేశీ కర్నాటకలలో కాంగ్రెస్ బాగా గెలిచింది. ఆ తరువాత కాంగ్రెస్ చీలినపిదప శ్రీమతిగాంధీ వ్యక్తిగత నాయకత్వాన్ని స్వీకరించినవారే శాసన సభ ఎన్నికలలో కూడా గెలిచారు. ఆమె పేరుమీద నిలబడిన వారు. గెలుపుగా లేనిది ఆమె స్వయంగా నిలబడితే ఎందుకు ఎన్నిక కారాదన్న ప్రశ్న నవంబరు 7 నాడు చిక్కమగళూరు వోటర్లు తగిన సమాధానాన్నే చెప్పారు.

శ్రీమతిగాంధీ ఒక రాజకీయ నందుకు ఆమెని అభినందించాలి.

పక్షానికి సాయకురాలుగా వుంటున్నారనటంకంటే ఆమెని మెజారిటీ కాంగ్రెస్ (ఐ) కి ఉనికి లేదనటం సమంజసంగా ఉంటుంది. 1975 జూన్ తరువాత జరిగినవాని నంతా పరిశీలించి చూసినట్లయితే మొన్న చిక్కమగళూరు ఎన్నికలో అంత పేడి ఎందుకు ఈ తప్పన్న మయింది కొంతవరకు అర్థం అవుతుంది ఆ ఎన్నిక రెండుపార్టీల (అంటే జనతా, కాంగ్రెసు (ఐ) ల) మధ్య జరిగిన పోటీ అనటంకంటే అది శ్రీమతి గాంధీకి, ఆమె అత్యవసర పరిస్థితిలో నిర్బంధించిన కొందరికి మధ్య జరిగిన పోటీలాంటి నమనితంగా ఉంటుంది. శ్రీయుతులు ఫెర్నాండెస్, మురికొందరు తీవ్రంగానే ఎన్నిక ప్రచారం చేశారు.

చివరికి చిక్కమగళూరు ఓటర్లు మరొక సారి శ్రీమతి గాంధీకే ఓటు అధికసంఖ్యలో వేశారు. ఆమె ప్రత్యర్థి శ్రీవీరేంద్ర పాటిల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికాని పేరు లో శ్రీమతి గాంధీతో పోల్చతగిన వ్యక్తికారు. అయినప్పటికీ ఆయనకి పడిన ఓట్లలో నలభైశాతాన్నా కొందెం తక్కువశాతం వచ్చాయి. శ్రీమతి గాంధీకి ఏభై ఐదుశాతం దాకా వచ్చాయి.

జనతాపార్టీలో వచ్చిన కొట్లాటలు, చీలికలు ఓటర్లలో కొందరికి అసంతృప్తి కలిగించి ఉండాలి. శ్రీమతిగాంధీ గెలుపు ఆ పార్టీలో అయిక మత్యాన్ని పెంచవచ్చు కాని జనతా అగ్ర నాయకులు కొందరిలో ముందు మార్పు రావాలని అనిపిస్తుంది.

శ్రీమతిగాంధీ హిందీ ప్రాంతానికి చెందినవారు. ఇప్పుడు ఒక దక్షిణాది రాష్ట్రం నుంచి ఎన్నికయి లోక్‌సభని ప్రవేశించనున్నారు. పార్లమెంటులో సామర్థ్యం కలవారుగా పేరు తెచ్చుకున్నవారు కాకపోయినప్పటికీ లోక్‌సభలో ఆమె కూర్చొనటం రాజకీయాలమీద తన ప్రభావాన్ని చూపించక మానదు. విజయాన్ని పొందినందుకు ఆమెని అభినందించాలి.

పేర్లు పిరాయింపు

సర్వాంగా సమగ్ర కాల్ల రోజుల్లో పనులు పెట్టబడ్డాయి పేర్లు మార్చడం మాత్రం. నిజానికి పిల్లలకు పేర్లు కాంగ్రెసువారు స్వాతంత్ర్య పోరాటకాలంలో భారతీయులను పాలించిన కలెక్టర్ పేర్లు పెట్టడం జరిగింది. ప్రజలకు భారత స్వాతంత్ర్య పోరాటకాలంలో భారతీయులను పాలించిన కలెక్టర్ పేర్లు పెట్టడం సబబుగా కనబడదు. ఈ పెత్తనధోరణి పోగిలే ఈ పరిపాలకుల పెట్టినపేర్లను, పదేండ్లలో మార్చుకోవలే పరిపాలకుల మార్చబడ్డారు. కనుక వేటి పరిపాలకులు కొందరు నిలిపిన పేర్లు మార్చడం అవసరం.

ఈ పేర్లు మార్చడం దక్షిణ ప్రాంతంలో మరీ వెర్రితలలేస్తున్నది. శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజ్యంలో కొత్తగా ఒంగోలు జిల్లాగా ఏర్పడిన జిల్లాకు ఏర్పాటు జేసినప్పుడు ఆ జిల్లాకు ప్రకాశం గారి పేరు పెడితే, ప్రకాశంగారి పట్ల ప్రజలకుండే అభిమానం పట్ల ఎంతవ్యక్తిగా కనబడలేదు. ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే అదే పొరబాటేనని తోస్తుంది. హైదరాబాదు జిల్లాకు ఏర్పడిన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు, తన మామగారి పేరు పెట్టడానికి సాహసిస్తారని ఎవరు వూహించగలరు? ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముందుకు కాని వెంకటరెడ్డిగారి పేర జిల్లా నామకరణం చేయడం ఆంధ్రులకు పార్శ్వంచదగిన విషయంకాదు. ఈ పైన్నారి చూస్తే జిల్లాలకు వ్యక్తుల పేర్లను తొలగించి ప్రాంతీయమైన నామకరణం చేయడమే మంచిదినిపిస్తుంది.

తమిళనాడులో ఒక ప్రాంతాన్ని ప్రత్యేకించి 'పెరియారు' జిల్లా తయారైంది. ఈ వ్యాధి విశ్వవిద్యాలయాలకు కూడా వ్యాపిస్తోంది. మధుర విశ్వవిద్యాలయం కావడం ఒక అవసాన్యం. శ్రీ కామరాజ ప్రముఖ దేశభక్తుడు. స్వాతంత్ర్య సమర యోధుడు. వినయ సంపన్నుడు ఆయన ప్రజల గౌరవానికి కృతజ్ఞతకు పాత్రుడు. కాని ఎందరో విద్యావేత్తల కాలవాలమైన దక్షిణ దేశంలో కామరాజ పేరుపెట్టవిశ్వవిద్యాయానికినామకరణంచేయడం, ఎంతో సౌష్ఠవంగా చెప్పాలంటే ఆయన స్మృతికి అగౌరవం చేయడం.

పశ్చిమబెంగాల్ విశ్వవిద్యాలయాలకు నామకరణం చేయడమే అనౌచిత్యం. కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై ఒక నిర్ణయాన్ని మార్చివేయడం న్యాయం. ఈ విధానం రాష్ట్రాల స్వాతంత్ర్యానికి విఘ్నమైతే, ముందు ముందు ఏలాటిపేర్లు వింటామో శంకరుడికే తెలియాలి. విశాఖలో మహాపేర్ల మంచి నడుస్తున్న ఒక స్ట్రీట్ కళాశాలకు వేటి ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ పేరు పెట్టడంటే, అందుండే అంతర్యం స్పష్టమవుతూనే ఉంది. కొలంబో యూరిదృష్టితో ముఖ్యమంత్రి 'జాతీయ పెట్టవద్దని' చెప్పడం న్యాయం. ఉదారంగాలక్షణ ప్రమాణంలో, ఏ అయ్యయ్యో, ఏ అమ్మాయో విరాళ మిచ్చి తన పేరుపెట్టమంటే అదివారి కీర్తి కాంక్ష యని భరించవచ్చును. కాని దాతృత్వంగా, ఒక పంకీచాన్సులో అధికారి నిర్బంధిత వారు మనో సంస్థలకు తమ పేర్లను పెట్టనిస్తే, భవిష్యత్తులో అవి తమంతటతామే చెరిగిపోతాయి.

ఈ పేర్లు మార్చే వ్యాధి పైనంతస్థులోనుంచి క్రిందకు జారిపోతే జిల్లాల పేర్లు నమ్మరంతులవరం కావచ్చును. ఆ పిమ్మట తాలూకాలకు కూడా సంక్రమించవచ్చును. ఈనాటి అనౌచిత్యం సంప్రదాయమైతే గ్రామాలపేర్లు కూడా మారవచ్చును. ఒకసారి మారడమే కాకుండా కొత్తమార్గం వారధికారంలో కొచ్చినప్పుడల్లా పేర్లుమారుతూనే ఉండవచ్చును. ఇది అసంభవంగా కనుబడవచ్చును. కాని జిల్లాలకు, విశ్వవిద్యాలయాలకు కొత్తగా పెడుతున్న పేర్లు చూస్తుంటే ఆలాటి మార్పులు సంభవమనే అనుకోవచ్చు. శ్రీ కామరాజ వంటి ఉత్తమ పురుషులను గౌరవించాలంటే వారిపేరిట ప్రజాహిత సంస్థలనో, సాంస్కృతిక సంస్థలనో నెలకొల్పాలి కాని, ఒక స్టేషనో ఖర్చు పెట్టి నక్కరలేకుండా జిల్లాలపేర్లను, విశ్వవిద్యాలయాల పేర్లనూ మార్చడం అమానీయులను గౌరవించడమనిపించదు కోదు.

రాజకీయాల్లో అధికారంలో ఉన్నవారు పిల్లల్ని విశ్వవిద్యాలయాలకు పంపి తప్పు లాభ కలుగుతుంటే, అమాంతం ఎవరైనా వారి పుట్టినరోజు కొస్తే ఒక పదిమందికి జవాబు పంపింది. 'కాలం మారిందండీ. మీ రోజు అన్నారు.' అంటూ ఉంటారు. కాలం మారిన మాట వాస్తవమే. ఇటీవల హైదరాబాదులో మహమ్మదాలీ శతవార్షికోత్సవాన్ని జరుపడానికి ఒక సంఘం ఏర్పడింది. మహమ్మదాలీ సేవలు 1921 సంవత్సరంలో గాంధిజీ కండగా నిలిచి నహాయ నిరాకరణోద్యమంలో కృషి చేశారు. కాకినాడ కాంగ్రెస్‌లో ఆలీ సోదరులు ప్రముఖ పాత్రను వహించారు. కాని రోజు ఏండ్లు తిరగకుండా వారు ముస్లిం లీగు నాయకులై దేశవిభజనకు కారకులు కూడా అయినారు. మహమ్మదాలీ ప్రజ్ఞా వంతుడైన వక్తకా రచయిత. భారత స్వాతంత్ర్య పోరాటంలు ఎదురు తిరిగిన ఆ మహమ్మదాలీ శతదినోత్సవాలను జరిపించడానికి మనం సంసిద్ధులవుతుండడం మన అవుదార్యానికి చిహ్నం. అలాగే పెరియారు విరుదాన్ని సంపాదించిన శ్రీ. వి. రామస్వామి నాయకర్ ఒకప్పుడు రాజాజీ భక్తుడైన కాంగ్రెస్ వాది. కాని కొద్దిరోజులలో ఆయన కాంగ్రెస్‌ను వదలి, హిందూమతం మీదనే దండెత్తినవాడు. అంతేకాకుండా, దేవాలయాలమీద, విగ్రహాలమీదదండెత్తినవాడు ఆయన గొప్ప హేతువాదిగా కూడా కాలక్షేపం చేసి మరణించాడు. ఒకానొక కాలంలో శ్రీ కామరాజు కూడా ఆయనకు శిష్యుడన్నాడు. డి.కె., డి.ఎం.కె., వగైరా దక్షిణాది రాజకీయపార్టీలకు ఆయన మూలపురుషుడు. మధ్యకాలంలో ఆయన పాత్ర అంతగా చెప్పుకోదగిన స్థితిలో లేకపోయినా, నేడాయన దక్షిణదేశంలో ఒక మహా ఋషిగా భావింపబడుతున్నారు. ఆయన పేరిట హిందూమత వ్యతిరేక ఉద్యమాలు సాగుతున్నాయి. వేటి తమిళ రిపోర్టులు మంచిలోనూ మారాలి తమిళనాడునే పేరిడు నాడు చేసినా ఆశ్చర్యపడనక్కరలేదు. మొదటిరోజుల్లో కాంగ్రెసును బలపరచిన జీవన్ పార్టీకోత్సవాలు కూడా మనదేశంలో జరిగితే ఆశ్చర్యపడనక్కరలేదు. అందుకే 'కాలంమారిం' దంటారు వేటి మన రాజకీయ వాయకులు.

—క్రొవ్విడి లింగరాజు.

వార్తాకదంబం

బనగాన పల్లిలో అదుపుణ్ణారతి సమావేశం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అరుణ భారతి అధ్వర్యాన ఒక సమావేశం జరిగింది. శ్రీ కమాలీ మహబూబ్ సాహెబ్ భగవద్గీతలోని 'సమైక్యతా భావన' అను అంశంపై ఉపన్యసించారు. అరుణ భారతి అధ్యక్షురాలు శ్రీ వై. రామమోహన రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రజాన కార్యదర్శి శ్రీ ఎన్. ఏ. మున్నా స్వాగతం పలికారు. శ్రీ ఎన్. గౌస్ సాహెబ్, శ్రీ మహబూబ్ సాహెబ్‌లు సభికులకు పరిచయం చేశారు.

స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ కె. టి. పద్మావార్, బి. డి. వో. శ్రీమతి పార్వతి దాయి, స్వామి హంసానంద సరస్వతి ముఖ్య అతిథులుగా వచ్చారు. శ్రీ వై. రామమోహన రెడ్డి, శ్రీ మహబూబ్‌ను దుశ్శాలువతో సత్కరించారు. శ్రీ గౌస్ సాహెబ్ వందన సమర్పణ చేశారు.

కాయంపేట హుషేలి

పరిగంగల్లుకు 8 కి. మీ. దూరంలో ఉన్న కాయంపేట హుషేలి పాండాల రామస్వామి ఆలయంలో ఇటీవల జరిగిన సభలో సర్వశ్రీ వేముం వెలుగోపాలరావు, గూడూరు నారాయణస్వామి, కందుకూరి శివానందమూర్తి, మోటు పల్లి కృష్ణమాచార్య, కేశవ మూర్తి పాల్గొని ఉపన్యసించారు. యాజ్ఞవల్క్య మూర్తి ప్రభృతులు వెంకట శరగోపాచార్యులు జరిపారు.

జమ్మల మడుగు

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సభకు ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థి నాయకుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి స్వాగతం పలికారు. కళాశాల విద్యార్థులు లాంతమ్మ, అయలక్ష్మి, నాగమణి ప్రార్థనా గీతం ఆలపించారు.

ఉపాధ్యాయులు శ్రీ ఎం. శ్రీనివాసమూర్తి, శ్రీ ఎన్. కనుల సాహెబ్, విద్యార్థులు శ్రీ ఎన్. చంద్రమౌళి, శ్రీ ఎన్. రాజగోపాల రెడ్డి, శ్రీ ఎన్. సూర్య నారాయణ తమ స్వీయకవితలను చదివారు. కార్యదర్శి శ్రీ బి. చలమయ్య వందన సమర్పణ చేశారు.

పలమనేరు

రాష్ట్ర అవతరణ దినోత్సవమును పురస్కరించుకొని పలమనేరు తాలూకా రచయితల సంఘంవారు సాహితీ సభ జరిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. సుబ్బరాయులు అధ్యక్షత వహించారు. శ్రీ విజయకుమార్ ప్రార్థనా గీతముతోను శ్రీ మానాంద్రం కృష్ణ స్వాగతపరిచయముతో సభ ప్రారంభమయినది.

శ్రీ కామిసెట్టి శ్రీనివాసులు సెట్టి శ్రీజొన్నగడ్డ విశ్వనాథం ముఖ్య అతిథులుగా వచ్చారు. సంఘకార్యదర్శి శ్రీ అందారు కుమారస్వామి సన్మానపద్యములు చదువగా, శ్రీ రాచపుడుగు రంగయ్య సెట్టి ముఖ్య అతిథులను సన్మానించారు. సంఘ గౌరవాధ్యక్షులు శ్రీ రామచమడుగు కృష్ణయ్య సెట్టి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ యం. యస్. మణి వందనసమర్పణ చేశారు.

దొగాకునారు దొంగలకుశిక్ష

భద్రాచలం తాలూకా, మేజిస్ట్రేటు శ్రీ బి. వి. కృష్ణారావు పొగాకువారు దొంగలు సింగరం గ్రామవాసులు వాగిరెడ్డి రాజయ్య అతని కొడుకు ధర్మరాజు అనే యిరువురికి రూ. 300లు విలువగల పొగాకు వారు దొంగిలించారని నేరానికి ఒక్కొక్కరికి రూ. 100లు జరిమానా, లేదా నెల రోజులు సాధారణ జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

భద్రాచలం పోలీసులు సరిలాల ఇన్‌స్పెక్టరు శ్రీ సి. లక్ష్మణాచారి అధ్యక్షతలో కేసు దర్యాప్తు జరిపి కేసు నమోదు చేశారు. (వి. వి.)

జానంపేటలో గ్రామీణబ్యాంకు

ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ డి. మురళీకృష్ణ ఇటీవల నాగార్జున గ్రామీణబ్యాంకు 91వ శాఖ జానంపేటలో ప్రారంభించారు. జానంపేట గ్రామ సర్పంచ్ శ్రీ పిల్లి పెట్టి బోయ్యయ్య అధ్యక్షత వహించారు.

నాగార్జున గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ శ్రీ వై. వి. ఎస్. మూర్తి బ్యాంకు నుండి పొందబడిన రుణాలను గూర్చి వివరించారు. ప్రారంభించి మేనేజరు శ్రీ వరసిహారావు వందన సమర్పణ చేశారు.

హుస్నాబాద్ తనిఖీ

జిల్లా కలెక్టరు శ్రీ డి. మురళీ కృష్ణ నేడు పెద్యాలు కులాల, పెద్యాలు తరగతుల హాస్టళ్లను తనిఖీచేసి విద్యార్థుల ఆహార పదార్థాలను గురించి, వారి యోగక్షేమాల గురించి పరిశీలించారు.

విద్యార్థులు హాస్టలు పదార్థాల విషయములో ఏమైనా యిబ్బందులు కలిగిన వెంటనే స్థానిక సబ్— కలెక్టరు దృష్టికి తీసుకు రావలసిందిగా చెప్పారు.

స్థానిక తహశీలుదారు శ్రీ బి. వి. కృష్ణారావు, బి. డి. ఓ, శ్రీ యల్. రాధాకృష్ణ కలెక్టరు వెంట వున్నారు

అడుగడుగునా స్పీడ్‌బ్రేకర్లు

పాల్వంచ—కిన్నెర సాని పి. డబ్ల్యు. డి. తారు రోడ్డులో ఏర్పడిన (గోతులు) వాహనాలకి అవరోధాలుగా ఉన్నాయి.

భాగవతారిణి-సభ

శ్రీమతి మద్దాలి సుశీల

"ఆకు సంవత్సరాల క్రితం కృష్ణపట్నం జిల్లా కలిగిన పట్నం పేర్కొన్నాము. నిజానికి ఇదే అక్కడ జిల్లా కేంద్రం ఏర్పాటుఅయ్యేటప్పటికి ఆ కేంద్రం మంచి ప్రసిద్ధమయ్యే కార్యక్రమాలలో పాల్గొనుచున్నాము. బాల్యంలో పటమ్మన్నారు, పరిశుభ్రతలు చెబుతున్నారు అన్నారు శ్రీమతి మద్దాలి సుశీల.

"కనులమ్మ కనులం" చిత్రంలో ప్రముఖ అమె పాటించబోతున్నారు. ఇంతకు ముందు 'అత్తవారిల్లు', 'రాధాకృష్ణ', 'అంగడిబొమ్మ' చిత్రాలలో అమె పాటించారు. అద్దంకి శ్రీరామమూర్తి, బందా కనకలింగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం, కాంతమూరి ప్రభృతులు సభనవ అమె పాటకాలలో పటించండి. ప్రముఖ సినీతార సౌందర్య అమె పాట్యం చేశారు. సినిమా జంగానికి అమెను శ్రీ కాట్రగడ్డ సభకుయ్య పరిచయం చేశారట.

పాఠకుడు చెప్పాలంటే ఆట, పాట, మాటలలో నిష్ణాతురాలు కావాలి. అలాంటి కళాకారిణి సినిమాలలో నటించడమేకుండ పట్టణాలకి అమె ఒక ప్రత్యేక సభలకాలను చేస్తారు.

తెలుగువారి దేవస్థానంలో అమెకు ఇటీవల ఆత్మీయులు పేర్కొన్నారు. బాల్యంలో తరగతిగదులలోనూ, అనధికారిక పాటల పోటీలలోనూ అమె పాల్గొని అమ్మవారుల గెలుచుకున్నారు. శ్రీ కృష్ణ ప్రభావంగా పుట్టి అభిమానులలో అమె పాఠకులుగా గానం చేస్తున్నారు.

కొంతకాలం [illegible] కొంతమంది కళాకారులతో [illegible] తరువాత చేశారు.

"కళాకారుడు అంకితభావంతోనూ, [illegible] ఇక పనులు కూడా అయితే గొప్ప చేస్తాడు. పాటకారిలో ఎలాంటి అవకాశం వచ్చినా పదిలపరుచుకోవడం వేరు" అన్నది స్వీకారిణి అంటున్న శ్రీమతి మద్దాలి [illegible] సుశీల.

లింగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం, కాంతమూరి ప్రభృతులు సభనవ అమె పాటకాలలో పటించండి. ప్రముఖ సినీతార సౌందర్య అమె పాట్యం చేశారు. సినిమా జంగానికి అమెను శ్రీ కాట్రగడ్డ సభకుయ్య పరిచయం చేశారట.

పాఠకుడు చెప్పాలంటే ఆట, పాట, మాటలలో నిష్ణాతురాలు కావాలి. అలాంటి కళాకారిణి సినిమాలలో నటించడమేకుండ పట్టణాలకి అమె ఒక ప్రత్యేక సభలకాలను చేస్తారు.

(పి. పి. రామారావు.)

మాడూరి సమస్య

(ఈ క్రింది 'మా వూరి సమస్యలు' పంపినవా రందరికి ఒక నెలరోజుల పాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సొంతర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు డివిజన్‌లలో వీటో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డుల పయిన మాత్రమే వ్రాసి పంపవలయును.)

సీతారాం పల్లిలో . . .

. . . ఖాడి భవనం, గ్రంథాలయం లేవు.

శ్రీ బెజ్జంకి వరకుచామలు, సీతారాం పల్లి, చింతాడ్క పోస్టు, సిద్దిపేట తాలూకా (మెదక్) 502103.

పెన్నవేముల కొరత

5000 జనాభాగల మాపూరికి బస్సు సౌకర్యం లేదు.

గోపు పెద్ద వెంకటేశ్వరులు పెన్నవేముల జమ్మలమడక తాలూకా (కడప)

పెంజేంద్ర సమస్య

మాపూరి గ్రంథాలయంలోని పుస్తకాలు సరిగ్గా లభ్యం కావడంలేదు.

పి. విజయలక్ష్మి, మీ కనకేంద్రరావు కమారెడ్డి, పెజేంద్ర గుడివాడ తాలూకా (కృష్ణా)

అయోధ్యా కాండ

యామిజాల పద్మనాభస్వామి

118 సర్గ

(ఆ 'మైపూత' సీతకు శ్రీరామరక్ష)

సావన్న మంగ రాగంధ
భూషణాని ప్రజ సుతా
మైథిలీ ప్రతి ఇగ్రాహ
ప్రీతి దాన మనుత్తమమ్ 21
ప్రతి గృహ్యాన తత్రీతా
ప్రీతిదానం యశస్వినీ
శ్రిష్టాంజలి పుటా తత్ర
సమువాస్త తపోధనమ్ 22

సీతమరి మాటాడలేదు. ఎంతో కంటే ఇంకా తాను కోరకుండా పుణ్యాత్మురాలు భుజిస్తున్న దివ్య పదార్థదానం అది. భక్తిగా తీసుకుని వాసాయి.

(అప్పుడప్పుడు ప్రముఖుడు ప్రతిభాగం ప్రతిదానం — సంతోషముతో కోరకుండా ఇచ్చే దానిని గ్రహించవచ్చు. కనుకనే సీత తీసుకున్నది. 'ప్రీతిదానం' — అనేవదం ఉపయోగించడముతోనే ఇదా అర్థం గర్భితమై ఉన్నట్టు (గమనింపు.)

తతా సీతా మనిందితాం
అబ్రవీదాయా ధృత వ్రతా
కదనం వ్రమ్మ మారేణేతధా
కాంచి దమ ప్రియామ్ 23

తానిచ్చిన ప్రీతిదానం గ్రహించి ప్రీతచిత్తురాలై మ్రొక్కి వినయంగా చేతులు జోడించి ఇంకేమిటి సెలవు? అన్నట్టు చూస్తూన్న సీతను చూసి అసూయా అసదమునకూ, వినడమునకూ ఇష్టమైన వృత్తాంతమును మరించి యిలాగ ప్రశ్న చేసింది.

(సశేషం)

విశ్వవిద్యాలయాలపై ఫిబవరిలో ఉపసంఘం నివేదిక

హైదరాబాదు, నవంబరు 8:

విశ్వవిద్యాలయాల నిర్వహణ తీరు, విశ్వవిద్యాలయాల స్థావన పద్ధతి గురించి మార్పులు సూచించే విమిత్తం ఉన్నతాధికార సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది. ఈ సంఘం తమ నివేదికను వచ్చే ఫిబ్రవరిలో సమర్పించ గలదని ఆశిస్తున్నట్లు ఆంధ్ర విశ్వ విద్యాలయ ప్రకటన తెలుపు తున్నది. జూలై 1న విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశం సిఫార్సు మేరకు ఈ సంఘం నియమించబడింది. దీనికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ జి. రాంరెడ్డి చైర్మెన్ రాష్ట్రంలోని నిజు విశ్వ విద్యాలయాలకు ఈ సంఘంలో ప్రాతినిధ్యం వున్నది.

ఆర్థిక సమీక్ష

ఆర్యా! 15—10—78 వ తేదీగల ఆంధ్రపత్రికలోని గ్రంథ సమీక్షలో శ్రీనాథుడు గాడిదపిల్లను పీవూ కవిని రావు కదా అనటానికి, అది పీడా నా కొడుకంచును పీడించిందన్న వాటువుకూ సంబంధం ఉన్నట్టు వ్రాశారు సమీక్షకులు. వాటి సందర్భాలు వేరు. కొండపీటిలో ప్రవిరూపా కవులమే అని చెప్పుకోవటాన్ని ఆక్షేపిస్తూ శ్రీనాథుడు చెప్పినట్లు ప్రచారంలోనే ఉన్న మాట విది 'బూడిదబుంగనై యొడలు పొడిమి దక్కి మొగంబు వెల్గనైవాడల వాడలం దిరిగి వారును వీరును వొచ్చి వోయునన్ గోడల గొందులందొ దిగి కూయుచు మందువు కొండపీటిలో గాడిద నీవునుం గవిని కావు కదా యనుమానమయ్యెడిన్'' ఎవరో ఆడినమాటను తప్పుగా ఆక్షేపిస్తూ చెప్పిన మాట విది: 'అడినమాట తప్పిన 'గాడిద కొడు' కంచు తిట్టగా వయ్యయ్యో 'వీడా నా కొడు ?' కందుకు గాడిద యోచ్చెంగతప్పు పశుల సంపన్నా!' ఈ రెండింటిని ఒకరే చెప్పారని గాని, వీటికి సంబంధం ఉందనిగాని మరెక్కడా నిరూపణ కాదు.

ఏలూరు పొట్టి అనంతరామయ్య, ప్రిన్సిపల్, ఇ.వి. కె. సంస్కృత కళాశాల, 3—3 అశుండల్ పేట, గుంటూరు—3

'మూన్నాళ్ల ముచ్చట'

ఆర్యా! అజితవగర్ విజయవాడ పట్టణానికి సమీపం మూడు కిలోమీటర్ల దూరంలో వున్నది. ధరావు 60 శాతం ప్రజలు జీవనాధారానికై విజయవాడ పట్టణానికి రావలసి వుంది. ఇటీవల విజయవాడ పట్టణాన్ని శోభాయమానంగా చేయాలనే తలంపుతో వగరంలోని కాలువ గట్లపై నివసిస్తున్న ప్రజల్ని ఇక్కడకు తరలించారు. దీనితో ఇచట నివాసుల సంఖ్య అధికమైంది.

వీరికి అందుబాటులోవున్న 8 పిటీ బస్సులలోనూ 4 బస్సులు మళ్ళ గ్రామవాసుల అవసరాలను తీర్చుతున్నవి. మిగిలిన బస్సులు ఈ పేరిట ప్రజలకు సరిపోవడంలేదు. ట్రాఫిక్ అధికారులు వోవర్‌లోడ్‌ను బస్సులలో అంగీకరించక పోవుటవలన పట్టణంలోని కార్యాలయాలలో పనిచేయుచున్న సిబ్బంది సకాలంలో చేరుకోలేకపోవుచున్నారు.

పెరిగిన జనాభాను దృష్టిలో వుంచుకొని గడచిన వారంలో అదనంగా 3 బస్సులను అధికారులు ప్రవేశపెట్టారు. వీటివల్ల ప్రజలకు కొంత వూరట కలిగింది. కాని ఈ మాతన సౌకర్యం మూన్నాళ్ల ముచ్చటగా మిగిలిపోయింది. ఈ బస్సులను మరల రద్దు చేశారు.

లేఖలు

సింగినాదం జీలకఱ్ఱ

తెలుగునాట వ్యవహారంలో రకరకాల పదాలు వాడుకలున్నవి. ఆ పదాలు అడుగుక ఏదో గాఢ భావం ఉంటుంది. వ్యవహారంలో ఆ గాఢతల తెలియకుండానే వినియోగాలుగా ఉపయోగిస్తారు. ప్రాచీన తెలుగు కావ్యాలైన ఇక్కడ 'చిక్కమార్క చరిత్రము' ముద్దుపళని 'రాధిక సాంత్వనము' చేమకూర వారి 'విజయ విలాసము' ముద్దుగు కావ్యాల్లో కవులు ఈ పదాలను శైలిపెన్నులేని వ్యాపారంలా విరివిగా ఉపయోగించారు.

ఒక్కొక్క పదాన్నుడివి తరచి, తరచి చూచినట్లయిన దానివెనుకనున్న చరిత్ర బయటపడుతుంది. ఆ చరిత్ర జాతి జీవనాన్ని పట్టి చూపిస్తుంది. మనం వాడే ప్రతిమాటకేదో అర్థం ఉంటుంది. మరికొన్నింటికి అస్పష్టంగా ఉంటుంది. పదానికర్థం తెలియదు గదా అని వాడకుండా ఉండలేంగదా. మన పూర్వులు ఉపయోగించే పదాలకు వింతైన అర్థాలు కావ్యస్తాయి. పదాలలో ఉన్న పదాలమధ్య అర్థం తొందరగా అన్వయంకాదు. కాని జాగ్రత్తగా పరిశీలిస్తే పదాలమధ్య సంబంధం మనకు బోధపడుతుంది.

మా బామ్మమీద నేను ఎప్పుడైనా సవాలు చేస్తే ఆమె ఒక్కసవ్వు నవ్వి, 'సింగినాదం జీలకఱ్ఱ'లే అని గుడ్లు మిటకరిస్తూ, హార్మోనియంలా మెట్లుస్థాయిలో పలికే రాగంలో ఒక్క సరాగ మాల నామీద విసిరేసి కొట్టుకుపోయింది— ఆ అర్థంలో కలుపుకుపోయిన ఉన్న సంగతి పేర్కొను మార్చుకోవడం అనౌచిత్యంగానే తోస్తుంది. మనకు అలాగేపిలవడం పెట్టడం మార్చుకోవడం, మార్చుకోవడంలోనూ కొత్తగా ఉద్భవించిన రాజకీయ పేర్లు పేర్లు పెట్టడం సబబుగా కనబడదు. ఈ పెత్తనధోరణి పోగిలే ఈ పరిపాలకుల పెట్టినపేర్లను, పదేండ్లలో మార్చుకోవలే పరిపాలకుల మార్చబడ్డారు. కనుక వేటి పరిపాలకులు కొందరు నిలిపిన పేర్లు మార్చడం అవసరం.

ఈ పేర్లు మార్చడం దక్షిణ ప్రాంతంలో మరీ వెర్రితలలేస్తున్నది. శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజ్యంలో కొత్తగా ఒంగోలు కేంద్రంగా జిల్లాను ఏర్పాటు జేసినప్పుడు ఆ జిల్లాకు ప్రకాశం గారి పేరు పెడితే, ప్రకాశంగారి పట్ల ప్రజలకుండే అభిమానం పట్ల ఎంతవ్యక్తిగా కనబడ లేదు. ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే అదే పొరబాటేనని తోస్తుంది. హైదరాబాదు జిల్లాను ఏర్పరిచిన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు, తన మామగారిపేరు పెట్టడానికి సాహసిస్తారని ఎవరు వూహించగలరు? ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముందుకు కాని వెంకటరెడ్డిగారి పేర జిల్లా నామకరణం చేయడం ఆంధ్రులకు పార్శ్వంచదగిన విషయంకాదు. ఈ పైన్నారి చూస్తే జిల్లాలకు వ్యక్తుల పేర్లను తొలగించి ప్రాంతీయమైన నామకరణం చేయడమే మంచిదినిపిస్తుంది.

తమిళనాడులో ఒక ప్రాంతాన్ని ప్రత్యేకించి 'పెరియారు' జిల్లా తయారైంది. ఈ వ్యాధి విశ్వవిద్యాలయాలకు కూడా వ్యాపిస్తోంది. మధుర విశ్వవిద్యాలయం కావడం ఒక అవసాన్యం. శ్రీ కామరాజ ప్రముఖ దేశభక్తుడు. స్వాతంత్ర్య సమర యోధుడు. వినయ సంపన్నుడు ఆయన ప్రజల గౌరవానికి కృతజ్ఞతకు పాత్రుడు. కాని ఎందరో విద్యావేత్తల కాలవాలమైన దక్షిణ దేశంలో కామరాజ పేరుపెట్టవిశ్వవిద్యాయానికినామకరణంచేయడం, ఎంతో సౌష్ఠవంగా

రేపే ఉదయం ఆటతో విడుదల!
ఈ దిగువ కేంద్రాలలో...

విజయవాడ	శాంతి
విజయవాడ	మారుతి
విశాఖపట్నం	రామకృష్ణా
గుంటూరు	లిబర్టీ
గుంటూరు	జ్యోతి
రాజమండ్రి	వెంకట నాగదేవి
కాకినాడ	స్వప్న (ఎ.సి.)
విజయనగరం	కల్పనా
తెనాలి	అలంకార్
ఏలూరు	అంబికా డీలక్స్
భీమవరం	వెంకట్రామా
గుడివాడ	గంగా మహల్
మచిలిపట్టణం	నటరాజ్
ఉయ్యూరు	వెంకటేశ్వరా
నెల్లూరు	రాధ థియేటర్
పొన్నూరు	అన్సారి థియేటర్
రామచంద్రపురం	అన్నపూర్ణ
తాటిపాక	తులసీమహల్
నిడదవోలు	శ్రీ గణపతి
ఒంగోలు	శ్యామ్‌ప్రసాద్
కావలి	వెంకటేశ్వర
గూడూరు	థియేటర్ శ్రీరామ్

★ ★ ★

హైదరాబాద్	దీపక్ మహల్
హైదరాబాద్ (అమీర్‌పేట)	శ్రీమహల్
హైదరాబాద్ (చిలకలగూడ)	శ్రీదేవి
సికింద్రాబాద్	రాజేశ్వర్
వరంగల్	కాకతీయ (35 ఎం.ఎం.)
ఖమ్మం	వినోద్ డీలక్స్

★ ★ ★

తిరుపతి	ప్రతాప్ టాకీస్
కర్నూలు	విక్టరీ
అనంతపూర్	వెంకటేశ్వర
కడప	అప్సర
బళ్ళారి	రాయల్ గ్రూప్ థియేటర్
చిత్తూరు	ప్రమీలా

ఎంరామకృష్ణారెడ్డి సమర్పణలో కృష్ణా మూవీస్ వారి
నీతిపతి సంహారం
ఆధారం ఎం.ఎస్.రెడ్డి నిర్మాత ఎం.సుబ్బారామిరెడ్డి కె.శంకరరెడ్డి

హుస్సేన్ సాగర్‌లో యువకుని శవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 8:

నగరంలోని హుస్సేన్‌సాగర్‌లో గుర్తు తెలియని ఒక యువకుని మృతదేహాన్ని పోలీసులు నేటి ఉదయం కనుగొన్నారు.

ఈ యువకుడు నిలిరంగు పాంటు, చొక్కా ధరించి వున్నాడని, అతని వయస్సు 20, 25 ఏళ్ళ మధ్య ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్‌మార్టంకు పంపినట్లు, విచారణ జరుపుతున్న కైపిటాల్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ విఠల్ పేర్కొన్నారు.

మన పరతులపైనే చైనాతో సాధారణసంబంధాలు: ప్రధాని

ఆగ్రా, నవంబరు 8:

భారతదేశం పరతులపైన, సమానమైనవిధిలో రీతిలోనే చైనాతో సాధారణ సంబంధాలు నెలకొల్పుకోగలమని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించినట్లు చెప్పారు.

అందుకే పొరుగుదేశాలతో స్నేహ సంబంధాలే భారత దేశం కోరుకున్నదని, అట్టి ఆశయం నిత్యమూ నిష్ఠమేనని ఆయన అన్నారు. ఉభయదేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పుకునే ప్రతిపాదన శ్రీ వాజపేయి సంతకం చేసినదని, అందుకు భారతదేశం మనస్ఫూర్తిగా ఆమోదించిందని ఆయన చెప్పారు.

మనకు తృప్తికరమైన పరిష్కారం అంటే ఏదానిలో ఉన్న భూభాగం గురించి ప్రస్తావిస్తున్నారా? అని ప్రశ్నించగా, ఆ భూభాగం తమదని వారు నిరూపించుకోవలసి వుంటుందని ప్రధాని సమాధానం చెప్పారు.

భారతదేశం చస్సా వైపు పెంచుతూన్నదని అనే ప్రశ్నకు సమాధానంచెప్తూ "సమస్యకు ఆమోదిత విధానం పాటించాలని మా కోరిక" అని ఆయన చెప్పారు.

గోయల్కొండా సమితిలో పోలీసు కాల్పులు: ఆదివాసి మృతి

బంగారుపూర్, నవంబరు 8:

వర్షధర్‌పూర్‌కు సమీపానగల గోయల్కొండా సమితిలో శనివారం, బాబాలతో ఆవేశమందిన ఆదివాసీలు దాడి చేసిన అనంతరం ఆత్మరక్షణార్థం పోలీసులు కాల్పులు జరపగా ఒక ఆదివాసి చనిపోయాడు. ఇద్దరు గాయపడ్డారు.

ఫీమాపాక గల ఆటవిలోని తెల్పిన పడ గొడుతున్న ఆదివాసుల విషయంలో పోలీసులు జోక్యం చేసుకోవటంతో ఈ దుర్ఘటన సంభవించింది.

వసంతుర్గ ఏజన్సీ
లాటరీ-మరొక శుభవార్త!
ది 2-11-1978 న జరిగిన హర్యానా స్టేట్ లాటరీ డ్రాలో మొదటి బహుమతి లక్ష రూపాయలు మా ఏజన్సీ ద్వారా అమ్మిన టిక్కెట్ నెం. A- 626846కు లభించింది.
నేడే మీ అదృష్టాన్ని మా ఏజన్సీ ద్వారా టిక్కెట్ కొని పరీక్షించుకోండి-
వసంతుర్గ ఏజన్సీ ఫోన్: 74217
అథరైజ్డ్ స్టాకిస్టు ఫర్ U P రాఫిల్ అండ్ అస్సామ్
దుర్గాభవన్ బిల్డింగ్స్, విజయవాడ-2
Suvarna

సహకారోద్యమ విముక్తికి మోహన్ ధారియా సూచన

తిరువూరు, నవంబరు 8:

సహకారోద్యమం నిజమయిన ప్రజా ఉద్యమంగా, సామాన్యులకు పేద వర్గాలకు లాభించే విధంగా రూపొందించబడాలంటే వెంటనే ఈ ఉద్యమాన్ని రాజకీయవాదుల, బ్యురోక్రాట్ల కబంధ హస్తాలనుంచి తప్పించాలని కేంద్ర వాణిజ్య పౌర సరఫరాల మంత్రి శ్రీ మోహన్ ధారియా సూచించారు.

పాడి పరిశ్రమ సహకార సంఘాల సమావేశం ప్రారంభిస్తూ రాజకీయవాదుల, బ్యురోక్రాట్ల పెత్తనంవలన సహకారోద్యమానికి చాలా కీడు జరిగిందని తెలిపారు. అయితే ప్రారంభంలో కొంత మేలు జరిగి వుండవచ్చునని అంగీకరించారు. సహకార సంస్థలు "ప్రజలచే, ప్రజలకోసం" అని వివరించారు. వారు క్రియాశీలకంగా పాల్గొనడం అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ ఉద్యమం బాగా వ్యాపించకపోవడానికి కారణం సరయిన నాయకత్వంలోపించడమేనని చెప్పారు. గ్రామాలలో దారిద్ర్యం ఎక్కువగా వుంటున్నదని, అచటి ప్రజలకు ఎక్కువగా ఉపాధి కల్పన జరగాలని సూచించారు. సరయిన ప్రణాళిక రచన, సమర్థవంతమయిన మానవ శక్తి ద్వారా 'దారిద్ర్యం' అనే సవాలును ఎదుర్కొనవచ్చు. నన్నారు

జీవరాజ్ మృతిపట్ల రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, నవంబరు 8:

గుజరాత్ రాష్ట్రంలో మొదటి ముఖ్యమంత్రిగా పని చేసిన డా. జీవరాజ్ మెహతా కాలధర్మం చెందటం పట్ల రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి మహారాష్ట్ర గవర్నరుకు పంపిన సంతాప సందేశంలో తీవ్ర విచారాన్ని వెలిబుచ్చారు.

శ్రీ మెహతా మంచి వైద్యులని, ఆయన బాధ్యతయుతమైన అనేక పదవులని నిర్వహించారని, ఆయన మృతి వల్ల దేశం ప్రముఖ నాయకుడ్ని, దేశభక్తుడ్ని కోల్పోయిందని ఆ సందేశంలో రాష్ట్రపతి పేర్కొన్నారు.

రాష్ట్రపతి తమ సంతాప, సానుభూతులను మెహతా కుటుంబ సభ్యులకు అందజేశారు.

5 వేల జనాభా గల పట్టణాలకు టెలిఫోన్ సౌకర్యం: వర్మ వివరణ

అలహాబాదు, నవంబరు 8:

అయిదు వేల జనాభాగల మైదానాలలోని పట్టణాలకు, గిరిజన ప్రాంతాలలో 2500 జనాభాగల పట్టణాలకు ఆరవ ప్రణాళికాంతానికి టెలిఫోన్ సౌకర్యం కల్పించ బడుతుందని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖమంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ ఆదివారం సాయంత్రం ఇక్కడ తెలియజేశారు.

జనతా ప్రభుత్వం గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యాలను విస్తరించడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వర్మ చెప్పారు. ఇంతవరకూ గ్రామీణ ప్రాంతాలలో 6 వేల పబ్లిక్‌కాల్ ఆఫీసులున్నాయని గత ఏడాదిలో టీటీసంఖ్య ఇంకో రెండువేలు పెరిగిందని ఆయన అన్నారు. 6వ ప్రణాళికాంతానికి ఇవి 15 వేలు కాగలవని, వీటిలో 40 శాతం గిరిజన ప్రాంతాలలో ఏర్పాటు అవుతాయని ఆయన వివరించారు. శాంతిభద్రతల పరిస్థితి మెరుగు పడేందుకు ఇది తోడ్పడగలదనివెప్పారు. 1980—81లో ఉపగ్రహాల్ద్వారా కమ్యూనికేషన్ సౌకర్యాలు ఏర్పడగలవని దీనివల్ల టెలిఫోన్ సౌకర్యాలు మెరగవడమేగాక టెలివిజన్, వాతావరణ వరద సూచన సౌకర్యాలుకూడా అభివృద్ధి చెందగలవని తెలియచేశారు.

ప్రజలచే నిషేధాజ్ఞల ఉల్లంఘన

చిక్మగలూరు, నవంబరు 8:

వోట్ల లెక్కింపు ప్రారంభం కాకముందే చిక్మగలూరు పట్టణం అంతటా 'పలానా' వారు ముందున్నారనే వదంతులు వ్యాపించాయి. శ్రీమతి గాంధి 'ఇంత' లీడ్‌లోఉన్నారని, శ్రీ పాటిల్ 'అంత' లీడ్‌లో ఉన్నారని జనం వూహాపోహాలు ప్రారంభించారు.

వాస్తవానికి పట్టణంలో నిషేధాజ్ఞలు ఉన్నాయి. జనం గుమి కూడరు. ప్రభుత్వ వాహనాలు పట్టణ మంతా తిరుగుతూ పదేపదే నిషేధాజ్ఞలను గుర్తు చేస్తూనే ఉన్నా పెద్ద ప్రయోజనం లేకపోయింది.

వోట్ల లెక్కింపు జరుగుతున్న పాలిటెక్నిక్ కళాశాల వద్ద నిషేధాజ్ఞలు లెక్కచేయకుండా జనం గుంపులు, గుంపులుగా చేరారు.

సారా షాపుపై గిరిజనుల దాడి

కొత్తగూడెం, నవంబరు 8

ఆళ్ళారుపాడు గ్రామంలోని సారా షాపుపై సోమవారం మధ్యాహ్నం 12 మంది గిరిజనులు దాడిచేసి షాపును ధ్వంసంచేసి, లోపల ఉన్న వారిని గాయపరిచారు గాయపడిన వారిలో ఒక మహిళ కూడా ఉన్నది.

పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అయూబ్ పాషా, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రభాకర్ రావు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి నిందితులను అరెస్టు చేశారు.

కామేశ్వరి ఎంటర్ ప్రైజెస్
(రిజిస్టర్డు)
ఆర్.టి.ఓ ఆఫీసు జంక్షన్, రైల్వే న్యూకాలనీ,
విశాఖపట్నం-530 016

మొదటి డ్రా: మా హెడ్‌ఆఫీసులో 31 డిసెంబరు 1978న జరుగబడును. కావున వెంటనే చేరండి. సభ్యత్వం ముగియవస్తున్నది.

మీరు 12 నెలలో రు 248లు మాత్రమే చెల్లించవలెను.
61 వ డ్రాలలో 11 లక్షలు గెలుచుకోండి.

రు ఒక లక్ష బహుమతి — 2	రు 10,000 బహుమతులు—3
రు 20,000 బహుమతులు— 2	రు 5000 బహుమతులు— 6
రు 1500 బహుమతులు—15	రు 1200 బహుమతులు—15
రు 1000 — 15	ఇంకనూ ఇతర 66000ల బహుమతులు

నేడే రు 24లను ఎం.ఒ / బ్యాంకు డ్రాఫ్టు / పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి మీ పేరు రిజిస్టరుచేసుకోండి. మీ ఉచితబహుమతి 16" ప్లాస్టిక్ సంచితీసుకోండి

బహుమతి ఏదీ రావప్పటికీ మీ పొదుపుతో బాటు రు 120 లు బోనసుగా పొందగలరు. మీ వాయిదాల సమ్మంటిని చెల్లించిన వెంటనే మీ పేర్న బ్యాంక్‌బాండ్ సర్టిఫికేటు యివ్వబడుతుంది.

అధిక ప్రతిఫలమునకు మరియు ఎక్కువ ఆదాయమునకు వాడండి

ఫ్యాక్ట్ కాంప్లెక్స్ 28:28



- ఫ్యాక్ట్ సంకీర్ణ ఎరువు 28:28 ప్రధాన పోషక పదార్థాలగు నత్రజని, భాస్వరాలను, అత్యున్నత స్థాయిలో సరఫరా చేస్తుంది.
- ఈ సంకీర్ణ ఎరువులోని నత్రజనిని మొక్కలు త్వరితంగా గ్రహించగలుగుతాయి.
- ఈ సంకీర్ణ ఎరువులోని భాస్వరం పూర్తిగా నీటిలో కరిగే రూపంలో ఉండటంవల్ల దీని నష్టాన్ని అరికట్టవచ్చు.
- తక్కువ ఖర్చులో, ఎక్కువ లాభానికి ఫ్యాక్ట్ 28:28 ఉత్తమమైన సంకీర్ణ ఎరువు.

పైర్లపై చల్లుటకు ఫ్యాక్ట్ యూరియాను వాడండి.

ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, ట్రావన్కూర్ లిమిటెడ్.
భారత ప్రభుత్వపు అధికారములోనికి తీసికొనబడినది
ఉద్యోగమండల్-683 501 కొచ్చిన్. నిరియా ఆఫీసు: 11-6-460/2, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500 004.

ARIES/FACT/128

అన్నివిధములైన పంటలకు, అన్నిరకములైన భూములకు ఫ్యాక్ట్ ఎరువులు.

అజంతా ఆర్ట్ పిక్చర్స్
శ్రీరామరక్ష
కుక్కమన్ కలర్
నిర్మాత: తాళ్లూరి రామారావు
దర్శకత్వం: "మన సత్యం
(క్రైమ్ స్పెషలిస్ట్)
నవరసం
సంగీతం: రాజయోగ
నిర్మాత: నిర్మల్ సుపర్ణ ఫిల్మ్స్
mvkr


నేటికీ అత్యధిక ప్రజాదరణతో...
రాజబాబు నటించిన సంతోషం సినిమా అవార్డు విన్నర్
70 జైత్రయాత్ర
పదహారేళ్ళ వయసు
ఆర్టిస్టిక్ కలర్
దర్శకత్వం: కె. రఘుపేంద్రరావు బి.ఎ.
నిర్మాతలు: అంగర సత్యం, బిద్దే రామారావు, అంగర లక్ష్మణరావు
తారకరామ

కృష్ణంరాజు సమర్పించు
జయకృష్ణా మూవీస్
నేటి విజయదశమి శుభసందర్భంగా
మన్యపాత్రుడు
ఆర్టిస్టిక్ కలర్
దర్శకుడు
ఓరి
నిర్మాత జయకృష్ణ
రచన ముళ్లపూడి వెంకటరమణ
సంగీతం కె.వి. మహాదేవన్ ఫొటోగ్రఫీ బాలూ మహేంద్ర
LAKSHMI PUBS
లక్ష్మీ పిలింస్